

హైదరాబాద్ టైమ్స్

ప్రతి వార్త సంచలనం



హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 263 బుధవారం 28 అక్టోబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

‘రోబోను నియమించుకుని, మనిషిని తొలగించే’ ధోరణి పెరిగిందన్న గేట్స్

మైక్రోసాఫ్ట్‌లో 60,000 మందికి స్వచ్ఛంద పదవీ విరమణ ఆఫర్

భారత్‌లోని ఉద్యోగులకు కూడా వర్తించనున్న వాలంటరీ ఎగ్జిట్ ప్లాన్

ఖర్చుల తగ్గింపు కోసమేనని, ఏఐ కారణం కాదని స్పష్టం చేసిన మైక్రోసాఫ్ట్



2

మాజీ మిస్ స్విట్జర్లాండ్ పై ట్రంప్

అత్యాచారం చేశారని డెమోక్రాట్ల ఆరోపణ

ఈ ఆరోపణలను ఓ నివేదికలో పొందుపరిచిన డెమోక్రటిక్ పార్టీ

ఇది రాజకీయ ప్రేరేపిత ఆరోపణ అని వైట్‌హౌస్ ఖండన

నవంబర్ 3 ఎన్నికల ముందు అమెరికాలో దుమారం రేపుతోన్న ఈ వ్యవహారం



2

కేటీఆర్, హరీశ్ రావు భ్రమల్లో ఉన్నారు



వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100 సీట్లు గెలుస్తుందని మహేశ్ గౌడ్ ధీమా

ఆలోచన లేకుండా అప్పులు చేసి కేసీఆర్ రాష్ట్రాన్ని ముంచారని ఆరోపణ

2

తెలంగాణకు పెట్టుబడుల పై ఫోకస్.. గ్లోబల్ సమ్మిట్‌తో రేవంత్ సర్కార్



రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే డిసెంబర్ 7,8,9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ -2026ను తెలంగాణ ప్రభుత్వం నిర్వహించ నుంది. ఇందులో భాగంగానే ఈ సమ్మిట్‌కు భారీ ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం చేస్తోంది. ఈ సమ్మిట్‌కు 550కు పైగా దేశీయ, అంతర్జాతీయ దిగ్గజ సంస్థలకు ఆహ్వానాలను అందించారు.

2



వీఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న జయేశ్ రంజన్

దరఖాస్తు పై నిర్ణయం తీసుకోవాల్సిన కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం

తెలంగాణ ఐటీ, పరిశ్రమల రంగాల్లో కీలక పాత్ర

2

ఎల్‌నినో ప్రభావంతో అన్ని ప్రాజెక్టులు ఎండిపోయే ప్రమాదం

ఎల్‌నినో ప్రభావంతో రాబోయే రోజుల్లో అన్ని ప్రాజెక్టులు ఎండిపోయే ప్రమాదం ఉందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రైతులు చాలా అనుభవజ్ఞులని ఈ కరువు పై దృష్టి పెట్టి రెండో పంటను వేయొద్దని కోరారు. ప్రతిపక్షాలు కూడా ఉన్న వాస్తవాన్ని అన్నదాతలకు



2

తుమ్మిడిహెట్టి నుంచి గ్రావిటీతో నీళ్లు తెస్తే రాజీనామా చేస్తానన్న హరీశ్



ప్రస్తుత కరవు కాంగ్రెస్ తెచ్చిన కరవు అని విమర్శ

తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు డీపీఆర్‌ను బహిర్గతం చేయాలని డిమాండ్

2

ఈటల రాజేందర్ పాదయాత్రకు బ్రేక్.. అనుమతి నిరాకరించిన పోలీసులు



జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ తరలింపు డిమాండ్‌తో యాత్రకు పిలుపు

ఘట్‌కేసర్ మండలం ఏదులాబాద్‌లో ప్రారంభానికి ముందే ఉద్రిక్తత

2

తెలంగాణకు పెట్టుబడుల పై ఫోకస్.. గ్లోబల్ సమ్మిట్‌తో రేవంత్ సర్కార్

రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే డిసెంబర్ 7,8,9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ -2026ను తెలంగాణ ప్రభుత్వం నిర్వహించనుంది. ఇందులో భాగంగానే ఈ సమ్మిట్‌కు భారీ ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం చేస్తోంది. ఈ సమ్మిట్‌కు 550కు పైగా దేశీయ, అంతర్జాతీయ దిగ్గజ సంస్థలకు ఆహ్వానాలను అందించారు. అక్టోబరు 29వ తేదీన న్యూఢిల్లీలో గ్లోబల్ సమ్మిట్ కర్టెన్ రైజర్ జరగనుంది. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి హాజరు కానున్నారు. వివిధ దేశాల రాయబారులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలకు తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానించనున్నారు. తెలంగాణకు భారీ పెట్టుబడులే లక్ష్యంగా గ్లోబల్ సమ్మిట్‌ను రేవంత్ సర్కార్ నిర్వహించనుంది. ప్రధాన సమ్మిట్‌కు 1,500కు పైగా కంపెనీలు, సంస్థల ప్రతినిధులకు ఆహ్వానాలను అందించనున్నారు. ఇప్పటికే చెన్నై, బెంగళూరు, హైదరాబాద్‌లో ఇన్వెస్ట్ తెలంగాణ రోడ్‌షోలు నిర్వహించిన విషయం తెలిసిందే. రక్షణ, ఏరోస్పేస్ రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నారు. రక్షా ఎక్స్‌పోలో పాల్గొనేందుకు వందకు పైగా కంపెనీలు, సంస్థలకు ఆహ్వానాలను అందించనున్నారు. ఫ్యూచర్ సిటీలో 25 సెక్టార్లుగా ప్రధాన సమ్మిట్ వేదికను విభజించారు. ప్లీనరీలు, సెమినార్లు, చర్చలు, ఒప్పందాల కార్యక్రమాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అంతర్జాతీయ ప్రతినిధుల కోసం రవాణా, వసతి ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి ప్రతినిధికి సమన్వయ బాధ్యతల కోసం సీనియర్ అధికారిని నోడల్ అధికారిగా నియమించనున్నారు. ఈ ఏర్పాట్లన్నీ నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని తెలంగాణ ప్రభుత్వ సీఎస్ సంజయ్ జాజు ఆదేశాలు జారీ చేశారు. యువతకు విస్తృత ఉపాధి అవకాశాల కల్పనే ఈ సమ్మిట్ ప్రధాన లక్ష్యమని సీఎస్ సంజయ్ జాజు పేర్కొన్నారు.

ఎల్‌నినో ప్రభావంతో అన్ని ప్రాజెక్టులు ఎండిపోయే ప్రమాదం

ఎల్‌నినో ప్రభావంతో రాబోయే రోజుల్లో అన్ని ప్రాజెక్టులు ఎండిపోయే ప్రమాదం ఉందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రైతులు చాలా అనుభవజ్ఞులని.. ఈ కరువుపై దృష్టి పెట్టి రెండో పంటను వేయొద్దని కోరారు. ప్రతిపక్షాలు కూడా ఉన్న వాస్తవాన్ని అన్నదాతలకు చెబితే బాగుంటుందని పేర్కొన్నారు. మంగళవారం సంగారెడ్డిలో మంత్రులు పొంగులేటి, దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి పర్యటించారు. ఈ సందర్భంగా సంగారెడ్డిలోని జడ్పీ హాల్లో ఉమ్మడి మెదక్ జిల్లా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు, ఎంపీ రఘునందన్ రావు, ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడారు. ధరణిని బంగాళాఖాతంలో వేసి భూ భారతిని తీసుకువచ్చామని వెల్లడించారు.

900 గ్రామాల్లో భూ సర్వే..

125 ఏళ్ల క్రితం పూర్తి భూ సర్వే జరిగితే... మళ్లీ ఇప్పుడు భూముల రీ సర్వే చేస్తున్నామని మంత్రి పొంగులేటి వివరించారు. 380 గ్రామాల్లో ఇప్పటివరకు పూర్తిగా భూ సర్వే పూర్తి అయిందని తెలిపారు. సర్వే పూర్తయిన గ్రామాల్లో వారికి భూమి హక్కు పత్రాలు ఇచ్చామని స్పష్టం చేశారు. 900 గ్రామాల్లో భూ సర్వే చివరి దశకు వచ్చిందని ప్రస్తావించారు. ఏడాదిన్నరలోపు తెలంగాణలో ఈ భూ సర్వే పూర్తవుతుందని చెప్పుకొచ్చారు. వివాదరహితమైన భూములను రాబోయే తరానికి అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. ఆధార్ ఎలా ఉందో భూదార్ అలా ఉండబోతుందని చెప్పారు.

కేంద్రం నుంచి నిధులు రావడం ఆలస్యం..

గ్రామీణ ప్రాంతాల్లో కట్టుకునే ఇళ్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రావడం ఆలస్యమైందని మంత్రి పొంగులేటి అన్నారు. తాజాగా కేంద్రం 2 లక్షల ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు. కేసీఆర్ హయాంలో కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు బొమ్మలకు మాత్రమే పరిమితం అయ్యాయని విమర్శించారు. తమది ప్రజాప్రభుత్వమని.. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి రక్షణ ఉంటుందని వ్యాఖ్యానించారు. ఈరోజు అఖిలపక్ష సమావేశం జరగుతుందని వెల్లడించారు. అఖిలపక్షంతో కలిసి కేంద్ర ప్రభుత్వ పెద్దలను త్వరలోనే కలుస్తామని తెలిపారు. తెలంగాణకు రావాల్సిన నిధులపై ప్రతిపక్షాలను తీసుకుని ఢిల్లీకి వెళ్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

వీఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న జయేశ్ రంజన్

తెలంగాణ సీనియర్ ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్ స్వచ్ఛంద పదవీ విరమణ (వీఆర్ఎస్) కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆయన నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అయితే, ఈ దరఖాస్తుపై కేంద్ర సిబ్బంది శిక్షణ వ్యవహారాల శాఖ (డీఓపీటీ), రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం పరిశీలించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ప్రస్తుతం జయేశ్ రంజన్ తెలంగాణ ప్రభుత్వంలో మెట్రోపాలిటన్ ప్రాంత, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. యూత్ అడ్వాన్స్‌మెంట్, పర్యాటక, సాంస్కృతిక, క్రీడల శాఖలకు సంబంధించిన అదనపు బాధ్యతలు కూడా చూస్తున్నారు. 1992 బ్యాచ్‌కు చెందిన జయేశ్ రంజన్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పలు కీలక పదవుల్లో పనిచేశారు. వైఎస్సార్ కడప, గుంటూరు, మెదక్ జిల్లాల కలెక్టర్‌గా సేవలందించారు. హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ చైర్మన్‌గా, ఏపీ పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఐటీ, పరిశ్రమలు, వాణిజ్య రంగాల అభివృద్ధిలో కీలక బాధ్యతలు నిర్వహించారు. హైదరాబాద్‌లో టీ-హబ్ ఏర్పాటు, ఐటీ రంగానికి సంబంధించిన విధానాల రూపకల్పనలో ముఖ్య పాత్ర పోషించారు. పరిశ్రమలకు పెట్టుబడులను ఆకర్షించే కార్యక్రమాల్లోనూ పనిచేశారు. ఈ ఏడాది ప్రభుత్వంలోని కీలక బాధ్యతలు చేపట్టిన ఆయన.. పదవీకాలం ముగియడానికి ముందే వీఆర్ఎస్ కోరడం ప్రాధాన్యం సంతరించుకుంది. సాధారణంగా 2027 సెప్టెంబర్ 30న పదవీ విరమణ చేయాల్సి ఉండగా, ఏడాది ముందుగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

ఈటల రాజేందర్ పాదయాత్రకు బ్రేక్.. అనుమతి నిరాకరించిన పోలీసులు

మల్కాజ్‌గిరి ఎంపీ, భారతీయ జనతా పార్టీ నేత ఈటల రాజేందర్ తలపెట్టిన "మహా పాదయాత్ర"కు పోలీసులు అనుమతి నిరాకరించారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌ను తరలించాలనే ప్రధాన డిమాండ్‌తో ఈరోజు ఉదయం ఈ యాత్ర ప్రారంభం కావాల్సి ఉండగా, చివరి నిమిషంలో పోలీసులు అనుమతి నిరాకరించడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, ఘట్‌కేసర్ మండలం ఏదులాబాద్ నుంచి నాలుగు రోజుల పాటు ఈ పాదయాత్ర జరగాల్సి ఉంది. ఇందులో భాగంగా ఈటల రాజేందర్ ఉదయాన్నే ఏదులాబాద్ చేరుకుని, స్థానిక రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు 5,000 మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి యాత్రను ప్రారంభించేందుకు సిద్ధమవుతుండగా, పోలీసులు ఆయనను అడ్డుకున్నారు. పోలీసుల చర్యపై ఈటల రాజేందర్ తీవ్రంగా స్పందించారు. తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పర్యటించి, ప్రజల సమస్యలను తెలుసుకునే హక్కు తనకుందని ఆయన స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారమే మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్‌కు లేఖ రాసి అనుమతి కోరినట్లు వెల్లడించారు. గతంలో ఎంపీగా ఉన్నప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ఇదే జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ సమస్యపై పార్లమెంటులో మాట్లాడారని ఈటల గుర్తుచేశారు. నాడు రేవంత్ రెడ్డి లేవనెత్తిన అంశంపైనే ఇప్పుడు తాను పాదయాత్ర చేస్తుంటే ఎందుకు అడ్డుకుంటున్నారని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. పోలీసుల అనుమతి నిరాకరణ నేపథ్యంలో పాదయాత్ర ముందుకు సాగుతుందా? లేదా? అనే దానిపై అనిశ్చితి నెలకొంది. ఈ క్రమంలో ఏదులాబాద్‌లో ప్రస్తుతం ఉద్రిక్త వాతావరణం కొనసాగుతోంది.

మాజీ మిస్ స్విట్జర్లాండ్ పై ట్రంప్ అత్యాచారం చేశారని డెమోక్రాట్ల ఆరోపణ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై సంచలన ఆరోపణలు వెల్లువెత్తాయి. మాజీ మిస్ స్విట్జర్లాండ్, మోడల్ అయిన బీట్రైస్ కీల్ తనపై ట్రంప్ అత్యాచారం చేశారని ఆరోపించారు. ఈ మేరకు డెమోక్రటిక్ పార్టీ రూపొందించిన ఒక నివేదికలో ఈ ఆరోపణలను పొందుపరచడం అమెరికా రాజకీయాల్లో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది. 1993 నవంబర్‌లో ట్రంప్ తనను అసభ్యంగా తాకారని గతంలో ఆరోపించిన కీల్, ఇప్పుడు అదే ఘటనలో ఆయన తనపై అత్యాచారం కూడా చేశారని పేర్కొనడం గమనార్హం.

డెమోక్రాట్ల నివేదికలో ఏముంది?

అమెరికా హౌస్ జ్యుడీషియరీ కమిటీలోని డెమోక్రాట్లు 53 పేజీల నివేదికను విడుదల చేశారు. లైంగిక నేరాలకు పాల్పడి జైలులో ఆత్మహత్య చేసుకున్న జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో ట్రంప్‌కు ఉన్న సంబంధాలపై లోతుగా దృష్టిసారించిన డెమోక్రాట్లు, ఈ నివేదికలో ట్రంప్‌పై ఉన్న పాత లైంగిక ఆరోపణలను మళ్లీ తెరపైకి తెచ్చారు. ఈ నివేదికలో భాగంగా కీల్‌తో జరిపిన ఇంటర్వ్యూల వివరాలను పొందుపరిచారు. కీల్ కథనం ప్రకారం.. 1993లో అట్లాంటిక్ సిటీలోని ట్రంప్‌కు చెందిన ప్లాజా హోటల్‌లో ఈ ఘటన జరిగింది. జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో కలిసి గడిపిన తర్వాత, హోటల్ గదిలో ట్రంప్ తనపై 'క్రూరంగా' అత్యాచారం చేశారని ఆమె ఆరోపించారు. తనకు 24 ఏళ్ల వయసులో న్యూయార్క్‌లోని ప్లాజా హోటల్‌లో జరిగిన ఒక అందాల పోటీల కార్యక్రమంలో తొలిసారి ట్రంప్‌ను కలిశానని ఆమె తెలిపారు. ఆ సమయంలో తనకు వీసా ఇప్పిస్తానని, న్యూయార్క్ యూనివర్సిటీలో సీటు కూడా చూస్తానని ట్రంప్ హామీ ఇచ్చారని, "నిన్ను నేను చూసుకుంటా" అని చెప్పారని కీల్ పేర్కొన్నారు. అనంతరం ట్రంప్ పక్కకు వెళ్లిన వెంటనే జెఫ్రీ ఎప్‌స్టీన్ తన వద్దకు వచ్చి, తాను ట్రంప్‌కు బెస్ట్ ఫ్రెండ్‌నని పరిచయం చేసుకుని పార్టీకి ఆహ్వానించాడని ఆమె తెలిపారు. ఆ తర్వాత, ట్రంప్‌ను కలవడానికి తనను పై అంతస్తుకు పిలిచారని, గదిలోకి ప్రవేశించిన వెంటనే ట్రంప్ వెనుక నుంచి పట్టుకుని, బలవంతంగా అత్యాచారం చేశారని నివేదికలో పేర్కొన్నారు. ఈ దాడిలో తన దుస్తులు చిరిగిపోయాయని, శరీరంపై పలుచోట్ల గాయాలై రక్తస్రావం కూడా జరిగిందని ఆమె వివరించారు. అత్యాచారం తర్వాత ట్రంప్ తనను మంచంపై కూర్చోబెట్టి, వీసా, యూనివర్సిటీ అడ్మిషన్ హామీలను పునరావృతం చేస్తూ, ఈ విషయం ఎవరికీ చెప్పవద్దని, "షో కొనసాగాలి" అని అన్నారని కీల్ ఆరోపించారు.

డెమోక్రాట్ల డిమాండ్.. వైట్‌హౌస్ ఖండన

ట్రంప్ ప్రవర్తనా సరళికి కీల్ ఆరోపణలు అద్దం పడుతున్నాయని డెమోక్రాట్లు అంటున్నారు. అటార్నీ జనరల్ టాడ్ బ్లాంచ్ ఈ కేసులో ట్రంప్‌ను రక్షించే ప్రయత్నం చేస్తున్నారని, అందుకే ట్రంప్-ఎప్‌స్టీన్ సంబంధాలపై స్వతంత్ర ప్రత్యేక న్యాయవాదిని నియమించి దర్యాప్తు జరిపించాలని హౌస్ జ్యుడీషియరీ కమిటీ డెమోక్రాట్ ప్రతినిధి జేమీ రాస్కిన్ డిమాండ్ చేశారు. అయితే, ఈ ఆరోపణలను వైట్‌హౌస్ తీవ్రంగా ఖండించింది. ఇది పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, నవంబర్ 3న జరగనున్న కాంగ్రెస్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని డెమోక్రాట్లు చేస్తున్న అసత్య ప్రచారమని రిపబ్లికన్ పార్టీ అధికార ప్రతినిధి ఒకరు విమర్శించారు. అధ్యక్షుడు ట్రంప్ చారిత్రక విజయాలతో రిపబ్లికన్లకు పెరుగుతున్న ఆదరణను దెబ్బతీసేందుకే ఈ నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ ఎన్నికల నేపథ్యంలో డెమోక్రాట్లు ఎప్‌స్టీన్‌కు సంబంధించిన ప్రకటనల కోసం ఇప్పటికే 35 మిలియన్ డాలర్లకు పైగా ఖర్చు చేసినట్లు తెలుస్తోంది.

కేటీఆర్, హరీశ్ రావు భ్రమల్లో ఉన్నారు

బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావు ఇంకా భ్రమల్లోనే జీవిస్తున్నారని, క్షేత్రస్థాయి వాస్తవాలను వారు గ్రహించడం లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రంగా విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100 సీట్లు గెలుచుకోవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మేధావి అని చెప్పుకునే కేసీఆర్ ఎలాంటి ఆలోచన లేకుండా అప్పులు చేశారని మహేశ్ గౌడ్ విమర్శించారు. ఎల్ నినో ప్రభావం దేశవ్యాప్తంగా ఉంటే, దాని గురించి హరీశ్ రావు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, 90,000 ఉద్యోగాలు పొందిన ప్రతి లబ్ధిదారుడు కాంగ్రెస్‌కే ఓటు వేస్తారని... క్షేత్రస్థాయిలో తమ పార్టీ బలంగా ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని... దేశంలో ఎక్కడా లేనంతగా తమ పార్టీలో సమన్వయం ఉందని మహేశ్ గౌడ్ తెలిపారు. నవంబర్‌లో అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, ఆ తర్వాత తమ ప్రత్యక్ష లక్ష్యం ఎన్నికలేనని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశమే లేదని, ఆ పార్టీ పని అయిపోయిందని జోస్యం చెప్పారు. ప్రస్తుతం ఉన్న 8 ఎంపీ సీట్లలో రెండు కూడా గెలవడం కష్టమేనని.. మరోవైపు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలలో ఒక్కరు కూడా గెలవరని అన్నారు. ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో 40 శాతం సీట్లు తమకే వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

తుమ్మిడిహెట్టి నుంచి గ్రావిటీతో నీళ్లు తెస్తే రాజీనామా చేస్తానన్న హరీశ్

తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టుల పై అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లికి గ్రావిటీ ద్వారా నీటిని తరలించడం సాధ్యమని నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, ఒకవేళ నిరూపించలేకపోతే నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రాజీనామా చేస్తారా? అని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వానికి బహిరంగ సవాల్ విసిరారు. గ్రావిటీతో నీళ్లు వస్తాయని ప్రభుత్వం అబద్దాలు చెబుతోందని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో నెలకొన్న కరవుకు ప్రభుత్వ వైఫల్యమే కారణమని హరీశ్ ఆరోపించారు. "ఇది కాలం తెచ్చిన కరవు కాదు. కాంగ్రెస్ తెచ్చిన కరవు" అని ఆయన వ్యాఖ్యానించారు. కృష్ణా, గోదావరిలో నీరు అందుబాటులో ఉన్నా ఎత్తిపోతలు చేపట్టకుండా ప్రభుత్వం రైతులను నష్టపరుస్తోందని విమర్శించారు. 33 శాతం వర్షపాతం లోటు ఉన్న ఏపీలో లేని క్రాప్ హాలిడే, కేవలం 17 శాతం లోటు ఉన్న తెలంగాణలో ఎందుకు ప్రకటించారని ప్రశ్నించారు. ప్రభుత్వం తక్షణమే మేడిగడ్డ బ్యారేజీకి మరమ్మతులు చేపట్టి, కన్నెపల్లి పంపుహౌస్ నుంచి నీటిని ఎత్తిపోయాలని డిమాండ్ చేశారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి రూ.25 వేల కోట్లు ఖర్చు చేస్తామంటున్నారని, అసలు ఆ ప్రతిపాదనకు సంబంధించిన డీపీఆర్‌ను ఎందుకు బహిర్గతం చేయడం లేదని నిలదీశారు. తుమ్మిడిహెట్టి వద్ద తగినంత నీటి లభ్యత లేదని కేంద్ర జల సంఘం స్పష్టం చేసిన తర్వాతే, తమ ప్రభుత్వం మేడిగడ్డ వద్ద కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టిందని ఆయన గుర్తుచేశారు.

'రోబోను నియమించుకుని, మనిషిని తొలగించే' ధోరణి పెరిగిందన్న గేట్స్

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రాకతో మానవ ఉద్యోగాలకు పెను ముప్పు పొంచి ఉందని, కంపెనీలు మానవుల స్థానంలో రోబోలను నియమించుకోవడానికి మొగ్గు చూపుతున్నాయని మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకులు బిల్ గేట్స్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన ఈ వ్యాఖ్యలు చేసిన కొద్ది గంటల్లోనే, మైక్రోసాఫ్ట్ సంస్థ సుమారు 60,000 మంది ఉద్యోగులకు స్వచ్ఛంద పదవీ విరమణ (వాలంటరీ ఎగ్జిట్) ఆఫర్‌ను ప్రకటించడం టెక్ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. 'ది అబ్జర్వర్'కు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో బిల్ గేట్స్ మాట్లాడుతూ, ఏఐ యుగాన్ని ఒక చారిత్రక పరిణామంగా అభివర్ణించారు. భూమిపై మనుషులే అత్యంత తెలివైన జీవులు అనే భావన ఇకపై చెల్లదని ఆయన వ్యాఖ్యానించారు. తొలుత వైట్ కాలర్ ఉద్యోగాలను, ఆ తర్వాత హ్యూమనాయిడ్ రోబోల ద్వారా శారీరక శ్రమతో కూడిన పనులను కూడా ఏఐ స్వాధీనం చేసుకుంటుందని ఆయన జోస్యం చెప్పారు. "రోబోను నియమించుకుని, మనిషిని తొలగించి, వెనక్కి తిరిగి చూడొద్దు" అనే ధోరణి వ్యాపార రంగంలో ప్రస్తుతం ప్రబలంగా ఉందని ఆయన విశ్లేషించారు. ఉద్యోగుల సంఖ్య తగ్గితే, ప్రభుత్వాలకు పన్నుల రూపంలో వచ్చే ఆదాయం తగ్గిపోతుందని, ఇది సామాజిక భద్రతా పథకాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని గేట్స్ హెచ్చరించారు. ఈ సమస్యను అధిగమించేందుకు ఏఐ వాడకంపై 'టోకెన్ ట్యాక్స్' విధించాలని, అలాగే తనలాంటి బిలియనీర్లపై పన్నులు పెంచాలని సూచించారు. తాను తన జీవితకాలంలో 14 బిలియన్ డాలర్ల పన్నులు చెల్లించానని, అవసరమైతే 40 బిలియన్ డాలర్లు చెల్లించడానికి కూడా సిద్ధంగా ఉన్నానని ఆయన పేర్కొన్నారు. బిల్ గేట్స్ ఇంటర్వ్యూ ప్రచురితమైన మరుసటి రోజే మైక్రోసాఫ్ట్ ఈ వాలంటరీ ఎగ్జిట్ ఆఫర్‌ను ప్రకటించడం గమనార్హం. అమెరికా, కెనడా, యూకే, భారత్‌లోని అర్హత కలిగిన బృందాలలో లెవెల్ 70, అంతకంటే తక్కువ స్థాయిలో ఉన్న ఉద్యోగులకు ఈ ఆఫర్ వర్తిస్తుంది. ఇది కంపెనీ మొత్తం వర్క్‌ఫోర్స్‌లో దాదాపు నాలుగో వంతు. అయితే, అన్ని బృందాలకూ ఇది వర్తించదు. ఈ ఆఫర్‌ను అంగీకరించిన ఉద్యోగులకు వారి సర్వీసు ఆధారంగా సెవరెన్స్ ప్యాకేజీ, కొంతకాలం పాటు స్టాక్ వెస్టింగ్, పరిమిత ఆరోగ్య బీమా, కొత్త ఉద్యోగం వెతుక్కోవడానికి సహాయం వంటివి అందిస్తారు. దీనిపై నిర్ణయం తీసుకోవడానికి ఉద్యోగులకు డిసెంబర్ ఆరంభం వరకు గడువు ఇచ్చారు. అయితే, ఈ ఆఫర్‌కు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణం కాదని మైక్రోసాఫ్ట్ స్పష్టం చేసింది. ఏఐ రంగంలో భారీ పెట్టుబడుల కోసం నిధులను సమకూర్చుకోవడానికి, ఖర్చులను తగ్గించుకునే వ్యూహంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

సంపాదకీయం

అధికారపీఠం కోసం వివేకహీన వ్యూహం!



అమెరికాలో గత కొన్నేళ్లుగా శ్వేత జాత్యాహంకారం పెరుగుతూపోతోంది. దీనికి ముఖ్య కారణం ఆర్థిక అసమానత్వం పెరిగిపోవడమూ, దానివల్ల సామాన్య అమెరికన్ల జీవనం కష్టమవడమూ. ఈ అసంతృప్తిని ట్రంప్ లాంటి వాళ్లు తమ రాజకీయ ప్రయోజనానికి వాడుకున్నారు. ఇతర దేశాల నుంచి వలస వచ్చినవాళ్లు, అమెరికన్ల ఉద్యోగాలను దొంగిలిస్తున్నారనీ, ప్రభుత్వ నిధుల్ని దోచుకుంటున్నారనీ, ట్రంపూ అతని అనుచరులూ వలసదారుల మీద విద్వేషాన్ని రెచ్చగొట్టారు. ట్రంప్ మొదటి పదవీకాలంలో ఈ వివక్ష నల్లజాతీయుల మీదా, లాటిన్ అమెరికా వారి మీదా, అరబ్ సంతతికి చెందిన వారి మీదా ముఖ్య లక్ష్యంగా సాగింది. అమెరికాలో ఉన్న కొంతమంది భారతీయులు, ఇది తమకు లాభదాయకమని భావించి, 'ఇండియన్స్ ఫర్ ట్రంప్' అని సంఘాలు మొదలెట్టి 'లాటిన్ అమెరికా నుంచి అక్రమంగా వలస వచ్చిన వారిని మీరు దేశంలోంచి తరిమేయండి. ఇండియా నుంచి చట్టబద్ధంగా వలస వచ్చిన మాలాంటి వాళ్లకు గ్రీన్‌కార్డులు వేగంగా ఇవ్వండి' అని అడగడమూ, ట్రంప్ కోసం ఎన్నికల్లో ప్రచారం చేయడమూ, విరాళాలివ్వడమూ చేశారు.ఇలాంటి వాతావరణంలో, ట్రంపునకు చెందిన రిపబ్లికన్ పార్టీ తరఫున రాజకీయాల్లోకి దిగిన వ్యక్తి, వివేక్ రామస్వామి అనే రెండో తరం భారతీయుడు (ఇండియా నుంచి వలస వచ్చిన తల్లిదండ్రులకు అమెరికాలో పుట్టిన వ్యక్తి). ఈ వివేక్ రామస్వామి చాలా చిన్న వయసులోనే కొన్ని అనుమానాస్పద పద్ధతుల ద్వారా కొన్ని వందల మిలియన్ డాలర్లు గడించినట్టు ఆరోపణలున్నాయి. క్లినికల్ పరీక్షల్లో విఫలమైన ఒక మందుకు హక్కులు సంపాదించి, దానికి పెద్ద మార్పులేమీ చేయకుండానే ఆ మందును మెరుగుపరిచామనీ, ఇప్పుడు చాలా బాగా పనిచేస్తుందనీ ప్రకటించి... కంపెనీ షేర్లను ఎక్కువ ధరలకు అమ్ముకుని, కొన్ని వందల మిలియన్ల డాలర్లు గడించినట్టు చెబుతారు. నిజానికి ఆ మందుకీ, మొదటి మందుకీ పెద్దగా తేడా లేకపోవడం వల్ల రెండోసారి క్లినికల్ పరీక్షలో కూడా విఫలం కావడం, వివేక్ మాటలు నమ్మి కంపెనీ షేర్లు కొన్నవాళ్లు నష్టపోవడమూ జరిగిందని భోగట్టా. దీన్ని చాలామంది మోసంగా పరిగణిస్తారు, అమెరికా ప్రస్తుత చట్టాల ప్రకారం ఇది నేరం కాకపోయినా! 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ నామినేషన్ కోసం వివేక్ బరిలోకి దిగగలిగింది అలా సంపాయించిన డబ్బు బలంతోనేనని అంటుంటారు. పేరుకు అభ్యర్థిత్వం కోసం ట్రంప్‌తో పోటీ పడినప్పటికీ, ట్రంప్ తనను ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవాలనే ధ్యేయంతోనే వివేక్ ప్రచారం జరిగింది. 2023లో మొదటి రిపబ్లికన్ డిబేట్‌లో ట్రంప్‌ను 'ఇరవై ఒకటో శతాబ్దపు అతిగొప్ప అధ్యక్షుడి'గా వివేక్ అభివర్ణించగా, ట్రంప్ నుంచి తిరిగి వివేక్‌కూ ప్రశంసలు అందాయి. ట్రంప్ అడుగులకు మడుగులొత్తినట్టు వ్యవహరించినా, చివరికి ట్రంప్ వివేక్‌ని ఉపాధ్యక్షుడిగా ఎంచుకోలేదు. ఆఖరికి పదవిలోకి వచ్చిన తరువాత మంత్రి పదవి కూడా ఇవ్వలేదు!ఇప్పుడు వివేక్ ఈ నవంబరు నెలలో జరగబోయే ఎన్నికల్లో ఓహియో రాష్ట్ర గవర్నరు పదవికి పోటీ పడుతున్న రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి. ఈ ఎన్నికల్లో వివేక్ ప్రత్యర్థి... డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థి 'ఏమీ యాక్టన్'. యాక్టన్ చిన్న వయసులోనే చాలా కష్టాలు పడింది. పిల్లల వైద్యంలో ఎం.డి చేసి, తరవాత ఓహియో యూనివర్సిటీలో ప్రొఫెసరుగానూ, ఓహియో రాష్ట్ర ఆరోగ్య శాఖకు డైరెక్టరుగానూ పని?చేసిన అనుభవం ఆమెకు ఉంది. ఈ మధ్య వెలువ డుతున్న సర్వేలు వివేక్ బాగా వెనకబడినట్టు చూపిస్తున్నాయి. ఉదాహ రణకు అక్టోబర్ 15--18 తేదీల మధ్య జరిపిన మారిస్ట్ పోల్ ప్రకారం, 50శాతం మంది ఓటర్లు యాక్టన్‌కు అనుకూలంగానూ, 43శాతం వివేక్‌కు అనుకూలంగానూ ఉన్నారు. ఈ పరిస్థితుల్లో వివేక్ నుంచి ఆఖరి ప్రయత్నంగా ఒక టీవీ ప్రకటన వచ్చింది. ఆ ప్రకటనలో వృద్ధురాలయిన యాక్టన్ తల్లి... తన కూతురు అబద్ధాలకోరు అనీ, తన జీవితమంతా అబద్ధాలాడుతూనే గడిపిందనీ, అబద్ధాలు చెప్పే అలవాటు నుంచి కోలుకోవడానికి ఆమెకే సహాయం అవసరమనీ, ఓహియో ప్రజలకు సహాయం చేసే పరిస్థితిలో తన కూతురు యాక్టన్ లేద'నీ చెప్పినట్టు ఆ వీడియోలో ఉంది. ఈ ప్రకటన వీడియో వచ్చిన వెంటనే యాక్టన్ గురించి అప్పటిదాకా ఏమీ తెలియని వారికి చాలా విషయాలు తెలిసి వచ్చాయి. అసలు యాక్టన్‌కు పన్నెండేళ్ల వయసు నుంచే తల్లితో ఎటువంటి సంబంధమూ లేదు. ఆమె తొమ్మిది నుంచి పన్నెండేళ్ల వయసు వచ్చే వరకూ తన సవతి తండ్రి చేతిలో అత్యాచారానికి గురైన విషయం అప్పట్లోనే ఆధారాలతో సహా కోర్టుదాకా వెళ్లింది. కోర్టు యాక్టన్‌నూ, ఆమె తమ్ముడినీ తల్లి కస్టడీ నుంచి విడిపించి, సొంత తండ్రికి అప్పగించింది. కోర్టులో క్రిమినల్ కేసు జరుగుతూ ఉండగానే యాక్టన్ తల్లి, తన కొత్త రేపిస్టు భర్తతో సహా రాష్ట్రం వదిలి పారిపోయింది. తరవాతి కాలంలో కొన్ని క్రిమినల్ కేసుల్లో వాళ్లిద్దరూ దోషులుగా కూడా తేలారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ) పోటీ

– రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగపిండి రమేష్



తెహెల్కా న్యూస్ అక్టోబర్ 27 మందమర్రి:

పట్టణంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ) కార్యాలయంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గూడెం తిరుపతి మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశానికి రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ) రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగపిండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం తుంగపిండి రమేష్ మాట్లాడుతూ.. రాన ున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపిటిసి,జెడ్పిటిసి కార్పొరేట్ ఎలక్షన్లలో అన్ని స్థానాల నుండి ఆర్ పి ఐ (ఏ) పార్టీ అభ్యర్థులు పోటీ చేయనున్నారని రమేష్ పేర్కొన్నారు.మందమర్రి మండలం లోని చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రజలు 60 వేల జనాభా కలిగి ఉన్నారని వీరంతా రాత్రి వేళల్లో రోడ్డు ప్రమాదాలు జరిగిన, గుండెపోటు వచ్చిన చుట్టుపక్కల గ్రామాల్లో రైతులకు పాముకాటుకు గురైన కరెంటు షాక్ గురైన ప్రమాద సమయంలో గర్భిణీ స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్య లకు ప్రభుత్వ దావాఖానకు వెళ్లాలంటే 15 కిలోమీ టర్ల దూరంలో ఉన్న మంచిరాల జిల్లా దావాఖానకు వెళ్లాల్సి వస్తుంది ఈ లోగా జరిగిన ప్రమాదాలకు ఎంతోమంది తమ ప్రాణాలను కోల్పోయారన్నారు. ఇప్పటికైనా ఈ ప్రమాదాలు అరికట్టాలంటే స్థానిక ఎమ్మెల్యే,ఎంపీ జిల్లా పాలన అధికారి సకాలంలో స్పందించి మందమర్రిలో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు డ్యూటీ డాక్టర్ ను మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆర్పి ఐ (ఏ)పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ పిండి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ పాలన లో ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని లెనోవా పేరు చెప్పి రైస్ మిల్లర్లు,వ్యాపారస్తులు బియ్యం,పప్పులు వంటనూనె కూరగాయలు ఇలా అనేక నిత్యావసర సరుకులు ధరలు పెంచారని దీనివలన దిన సరి కూలీలు మధ్యతరగతి కుటుంబాలు ఏమి కొన లేని పరిస్థితులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా నిత్య వసర సరుకులు ధరలు అదుపు చేయాలని రమేష్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో సీనియర్ నాయకులు పులిపాక శ్రీనివాస్, కొప్పుల సంజీవ్,మామిడి పల్లి ప్రకాష్, ఎండి. యాకూబ్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదలకు సొంతింటి కల సహకారం

-1100 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రొసీడింగ్స్ పంపిణీ.

-ప్రతి ఆడబిడ్డ కళల్లో సంతోషం చూడడమే నా లక్ష్యం.

-విమర్శలకు అభివృద్ధితోనే సమాధానం.

-ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్.



తెహెల్కా న్యూస్ అక్టోబర్ 27 రామగుండం :

రామగుండం నియోజకవర్గంలోని 1100 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రొసీడిం గ్స్‌ను మంగళవారం ఎన్‌టీపీసీ లోని కాకతీయ కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చేతుల మీదిగా ప్రొసీడింగ్స్ అందజేశారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. పేద ప్రజలకు సొంత ఇల్లు కల్పించడం ద్వారా వారి జీవితాల్లో భరోసా, భద్రత కల్పిం చాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. మొదటి విడతలో ఇళ్లు మంజూరు కాని అర్హులైన లబ్ధిదారులకు రెండో విడతలో అవకాశం కల్పించే ందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. రామగుండం నవ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం రామగుండం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపా యాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం, పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగు తోందన్నారు. రామగుండం ప్రాంతంలో రహదా రులు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు ప్రజల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.రామగుండం పారిశ్రామిక ప్రాంతంగా మరింత అభివృద్ధి చెందేలా, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందేలా సమగ్ర అభివృద్ధి ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. అభివృద్ధి కార్య క్రమాలతో పాటు పేదలకు ఇళ్లు, సంక్షేమ పథకాల అమలుకు సమాన ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. రామగుండం రూపురేఖలను మార్చి, అభి వృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి లబ్ధి చేకూరేలా కృషి చేస్తామని, అర్హులైన వారెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మే యర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ, రామగు ండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు ఎం.డి. ముస్తఫా, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు తదిత రులు పాల్గొన్నారు.

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం TWUకే సాధ్యం: రాజిరెడ్డి

హైదరాబాద్: ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం TWU కే సాధ్యమని TWU రాష్ట్ర అధ్యక్షుడు మొగుళ్ల రాజిరెడ్డి అన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి VST ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఓటమి ఎదురైనా 14 వేల మంది కార్మికులు తమపై నమ్మకంతో ఓట్లేశారని, వారి సంక్షేమం, హక్కుల పరిరక్షణే లక్ష్యంగా పని చేస్తామన్నారు. 9 రీజియన్లు, బస్ భవన్ సహా 3 నాన్ ఆపరేషనల్ యూనిట్లలో మద్దతు లభించిందని, 49 డిపోల్లో గెలిచామన్నారు. విలీనంతో పాటు కార్మికుల హామీల అమలుకు ప్రభుత్వంతో చర్చిస్తామని, అవసరమైతే పోరాడతామని తెలిపారు. డ్యూటీ రిలీఫ్‌లు, బస్ భవన్‌లో యూనియన్ కార్యాలయం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. CCS ఎన్నికల్లో TWU సత్తా చాటుతుందన్నారు. ప్రధాన కార్యదర్శి అశ్వద్ధామ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల నమ్మకాన్ని నిలబెట్టుకుం టామన్నారు. 97 డిపోల్లో 4 వేల ఓట్ల తేడాతో ఓడామన్నారు. ఈ సమావేశంలో వేణుగోపాలచారి, రాములు నాయక్,బొంతు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో మూడు తీర్మానాలు ఆమోదించారు. ఆర్టీసీ భూముల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కార్మికులకు కేటాయించాలి, రాష్ట్ర కమిటీ బాధ్యతలను అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు అప్పగించడం, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని తీర్మానించారు.



సర్పంచ్ పైనా దాడి చేసిన వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని

తెహెల్కా న్యూస్, అక్టోబర్ 27, నారాయణఖేడ్, ప్రతినిధి:

నారాయణఖేడ్ నియోజకవర్గం, సిర్గాపూర్ మండలం, సంగెం సర్పంచ్ ధర్మా నాయక్ కి రాజకీయ కక్షతో గ్రామస్థులు వారి పైనా వారి కుటుంబ సభ్యులపై దాడి చేయటం జరిగింది. ధర్మా నాయక్‌ని పరమ ర్శించిన తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయ కులు అరుణ్‌రాజ్ శేరికార్ మరియు నారాయణఖేడ్ టీఆర్ ఎస్ పార్టీ నాయకులు నర్వ మాణిక్యం, మోహన్ నాయక్, సంగమేశ్వర్, నర్సింలు నాయకులు కలి సారు. అధికార పార్టీ అండదండలతో సర్పంచ్ పైనా దాడి చేయటం మంచిది కాధాని అరుణ్‌రాజ్ అన్నా రు.పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టిన కూడా చర్యలు తీసుకోకపోవటం సరికాదని ఒక ప్రజా ప్రతినిధికి రక్షణ లేని ప్రభుత్వం సాధరణ ప్రజలకు రక్షణ యేమి ఉంటుంది అని అరుంరాజ్ ప్రశించారు,సర్పంచ్ పైనా దాడి చేసిన వారిపైనా కఠిన చర్యలు తీసుకో వాలని జిల్లా కలెక్టర్ కి SP కి అరుణ్‌రాజ్ శేరికార్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్య కర్తలు నాయకులు పాల్గొన్నారు.

ఓట్ బచావో దేశ్ బచావో కార్య క్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

తెహెల్కా న్యూస్ భువనగిరి27-10-2026



ఏఐసీసీ పిలుపు మేరకు యాదా ద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అధ్యక్షతన ఈ రోజు భువనగిరి పట్టణంలోని వివేరా హోటల్‌లో నిర్వహించిన ఓటు బచావో దేశ్ బచావో కార్యక్రమం లో భువనగిరినియోజకవర్గ శాస నసభ్యులు కుంభం అనిల్ కుమా ర్ రెడ్డి,ఏఐసీసీ పరిశీలకులు శ్రీ రాం భూపాల్ రెడ్డి,టీపీసీసీ ఉపా ధ్యక్షులు వినోద్ రెడ్డి,సూర్యాపే ట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య పాల్గొన్నా రు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లా డు తూ..SIR అనేది ఓటు నమోదు చేసుకునే కార్యక్రమంకాదు. ఓట్ల ను తొలగించే కార్యక్రమం అని వ్యాఖ్యానించారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం SIR ప్రక్రియ పేరిట ద్వారా ప్రజల ఓటుహక్కు ను దెబ్బతీస్తోందని ఆరోపించారు.ఎన్నికల ప్రధాన కమిష నర్ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుం టున్నారంటూ ఎన్నికల కమిషన్‌లోని సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసిన విషయాన్ని ఆయన ప్రస్తా వించారు.ఇప్పటికే ఉన్న ఓట్లను తొలగించి,మళ్లీ ఓటు నమోదు చేసుకోవాలనే ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సుప్రీంకోర్టు తప్పుప ట్టిందని పేర్కొన్నారు. మరోసారి కేంద్రంలో బీజేపీ ప్రభు త్వం అధికారం లోకి రావాలనే లక్ష్యంతో ఓటు చోరీకి పాల్పడు తున్నారని కాంగ్రెస్ పార్టీ ఆరోపి స్తోందని తెలిపారు. ఓటు హక్కు పరిరక్షణ,ఎన్నికల ప్రక్రియలో పారద ర్శకత,ప్రజాస్వామ్య విలు వల సంరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని పేర్కొ న్నారు. ఈ నేపథ్యంలో న వంబర్ 1న ఢిల్లీలో నిర్వహిం చ నున్న ఓటు బచావో దేశ్ బచావో ధర్నా కార్యక్రమాన్ని విజయవం తం చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో యాదాద్రి జిల్లా కు చెందిన మున్సిపల్ చైర్మన్లు, పీఏసీ ఎస్ చైర్మన్లు,ఆత్మ కమిటీ చైర్మన్లు,జిల్లా కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు,పట్టణ,మండ ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, అనుబంధ సంఘాల నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

బిజెపి పట్టణ మహిళా మోర్చా ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మె ల్సీ ఓటరు నమోదు కార్యక్రమం

తెహెల్కా న్యూస్ భువనగిరి27-10-2026




పట్టణంలోని వివిధ పాఠశాలల్లో బీజేపీమహిళా మోర్చాఆధ్వర్యం లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓట రు నమోదుకార్యక్రమం పట్టణం లోని వివిధ పాఠశాలల్లో ఖమ్మం వరంగల్ నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్య క్రమాన్ని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అవగాహన కల్పించి, వారి నమోదు ప్రక్రియను పూర్తి చేయించారు. ఈ సందర్భంగా బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాధురి చంద్ర మాట్లాడుతూ.. పట్టభద్రులందరూ తమఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించు కోవాలని,చివరి తేదీ వరకు వేచి చూడ కుండా ముందస్తుగానే ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. పట్టభద్రులకు లభించిన ఈ అరు దైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,ఓటరు నమోదు తో పాటు రాబోయే ఎమ్మెల్సీ ఎ న్నికల్లో కూడా తమ ఓటుహక్కు ను తప్పనిసరిగా వినియోగించు కోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. భువనగిరి పట్టణంలోని వివిధ పాఠశాలల్లో నిర్వహించిన ఈ నమోదు కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యు రాలు మాజీ కౌన్సిలర్ జనగాం కవిత ఉపాధ్యాయులకు తగిన సూచనలు అందించి,పట్టభద్రు ల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హ క్కు ప్రాధాన్యతను వివరించారు. ఈకార్యక్రమంలో బిజెపిమహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కౌన్సిలర్ బండారి స్వర్ణలత,పట్ట ణ మహిళా మోర్చా అధ్యక్షురా లు ఎంగి ప్రేమలత,వివిధ పాఠ శాలల యజమాన్యాలు ఉపా ధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాగోల్‌లో చిరుతపులి సంచరిస్తోందంటూ ఫేక్ ఫోటో ప్రచారం

-ప్రజల్లో భయాందోళనలు సృష్టించిన వ్యక్తిపై కేసు నమోదు.

ఎల్బీనగర్,అక్టోబర్ 27,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.



నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆనంద్ నగర్, ఫతుల్లాగూడ ప్రాంతంలో చిరుతపులి సంచరిస్తోం దంటూ నకిలీ ఫోటోను సృష్టించి ప్రచారం చేసిన వ్యక్తి సతీష్ తండ్రి ఉమేష్, వయస్సు 21 సంవత్స రాలు వృత్తి ప్రైవేట్ ఉద్యోగం,ఫతుల్లాగూడ, రోడ్ నెంబర్ 9, స్వస్థలం హుబ్లీ కర్ణాటక, అతనిపైన నాగోల్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే, 26-10-2026న ఉప్పల్ ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి చెందిన డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఎం. అనిత ఫిర్యాదు చేశారు. 24-10-2026 అర్ధరాత్రి సమయంలో నాగోల్‌లోని ఆనంద్ నగర్, ఫతుల్లా గూడ ప్రాంతంలో ఉన్న భాష్యం స్కూల్ సమీపంలో చిరుతపులి సంచరిస్తోందంటూ ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్, ఉప్పల్‌కు సమాచారం అందింది.దీంతో ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. విచారణలో సచిన్ అనే వ్యక్తి చాట్ జిపిటి ద్వారా చిరుతపులి ఫోటోను కృత్రిమంగా సృష్టించి, దానిని తన యజమానికి పంపించినట్లు గుర్తించారు. సదరు యజమాని ఆ ఫోటోను నాగోల్ ఎస్‌హెచ్‌ఓకు పంపించినట్లు విచారణలో వెల్లడైంది. సదరు వ్యక్తి మద్యం మత్తులో ఉన్న సమయంలో అతడిని నాగోల్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మరుసటి రోజు ఉదయం సంబంధిత ప్రాంతంలో విచారణ చేపట్టగా, అక్కడ చిరుతపులి సంచరించినట్లు ఎలాంటి నిర్ధారణ కాలేదు. చిరుతపులి ఫోటోను కృత్రిమంగా సృష్టించి ప్రచారం చేసినట్లు గుర్తించారు. ఈ తప్పుడు ప్రచారం కారణంగా ప్రజల్లో భయాందోళనలు కలిగే అవకాశం ఉండటంతో పాటు, అటవీ శాఖ అధికారులు మరియు పోలీసు సిబ్బంది విలువైన సమయాన్ని వెచ్చించాల్సి వచ్చిందని ఫిర్యాదుదారు పేర్కొన్నారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పట్టణం లో సైకిల్ ర్యాలీ

-పోలీసు అమర వీరుల త్యాగాలను స్మరించుకుం టూ

-ప్రజల్లో అవగాహన కల్పించ డమే లక్ష్యం.

తెహెల్కా న్యూస్ భువనగిరి27-10-2026



జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పట్టణం లో సైకిల్ ర్యాలీ నిర్వహించారు.జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఐఏఎస్, జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యా దవ్ ఐపీఎస్,అదనపుఎస్పీ లక్ష్మీ నారాయణ ర్యాలీలో పాల్గొన్నా రు. భువనగిరి మార్కెట్ యార్డు నుంచి ప్రారంభమైన ఈ సైకిల్ ర్యాలీ పట్టణంలోని ప్రధాన మా ర్గాల మీదుగా కొనసాగి భువనగిరి రైల్వే స్టేషన్ వద్ద ముగిసిం ది.ఈ కార్యక్రమంలో డీఎస్పీలు శ్రీని వాస్ నాయు డు, రవీందర్, సురేష్ జిల్లాలోని సీఐలు, ఆర్ఐలు, ఎస్ హెచ్ఓలు,ఎస్ఐలు,ఇతర పోలీ సు సిబ్బంది పాల్గొన్నారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ అను రాగ్ జయంతి,జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రజల రక్షణ,శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాల ను సైతం త్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలు, త్యాగాలు చిర స్మరణీ యమని పేర్కొ న్నారు. వారి త్యాగాలను స్మరిం చుకుం టూ ప్రజల్లో పోలీస్ శాఖ పట్ల అవగాహన, గౌరవం పెంపొందిం చడంతో పాటు పోలీసులకు, ప్రజ లకు మధ్య సత్సంబంధాల ను మరింత బలో పేతం చేయడ మే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ మని తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్స వాల్లో భాగంగా నిర్వహి స్తున్న వివిధ కార్యక్రమాల్లో ప్రజ లు,యువత,విద్యార్థులు భాగ స్వాములై పోలీసు అమరవీరు లకుఘనమైన నివాళులు అర్పిం చాలని వారు పిలుపునిచ్చారు.

కలెక్టర్ చేతుల మీదుగా ఐ వి ఓ కి ప్రతిష్టాత్మక గౌరవం!



కోదాడ ,అక్టోబర్ 27(తెహెల్కా న్యూస్)

ఇండియన్ వెటరన్స్ ఆర్గనైజేషన్ (IVO) జాతీయ కార్యవర్గం సూర్యా పేట జిల్లాకు “ఐ వి ఓ జాతీయ ఐకానిక్ జిల్లా–2026” మరియు తెలం గాణకు “ఐ వి ఓ ఉత్తమ రాష్ట్రం–2026” అవార్డులు ప్రకటించింది. ఈ ప్రశంసా పత్రాన్ని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ చేతుల మీదుగా ఐ వి ఓ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వెట రన్ డాక్టర్ జి మధుసూధన రావు అందుకున్నారు. 25 ఏళ్ల తర్వాత అమర జవాన్ గోపయ్య కి న్యాయం, 100 అడుగుల జాతీయ జెండా, 9 కే యం ఐ వి ఓరోడ్డు, 24 గంటల కాల్ సెంటర్ – ప్రభుత్వ నిధులు లేకుండా సాధించిన ఘనతకు ఈ గౌరవం దక్కింది.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి :తాసిల్దార్ మంగ



నడిగూడెం, అక్టోబర్ 27(తెహెల్కా న్యూస్)

మండలంలోని సమస్త ప్రజానికానికి తెలియపరుచునది ఏమనగా, శ్రీయుత జిల్లా కలెక్టర్, సూర్యాపేట శ్రీ తేజస్ నందలాల్ పవర్ సూచన మేరకు, 50–60 కి.మీ వేగంతో గాలులు వీస్తూ, భారీ నుండి అతి భారీ వర్షాలు 27వ తారీకు రాత్రి నుండి ఉండవచ్చును అని తెలిపరచినారు. కావున నడిగూడెం మండలంలోని సమస్త ప్రజలు తమ ఇండ్లలోనే ఉండవలసినదిగా కోరుతూ, అదే విధంగా కాలువలు, చెరువులు, కుంటలు, శిధిలమైన గుడిసెలలోకి వెళ్లకుండా సురక్షిత ప్రదేశంలో ఉండవలసినదిగా నడిగూడెం తాసిల్దార్ ఆర్ మంగ కోరారు.

సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి!

-ఆన్‌లైన్ గేమింగ్, ఓటీపీ మోసాల పట్ల జాగ్రత్త అవసరం

-- నడిగూడెం ఎస్ఐ తేజస్విని



నడిగూడెం: అక్టోబర్ 27(తెహెల్కా న్యూస్)

సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడంలో భాగంగా నడిగూడెం పోలీస్ స్టేషన్ ఎస్ఐ తేజస్విని, సిబ్బంది ఆధ్వర్యంలో నడిగూడెంలోని తెలంగాణ గురుకుల పాఠశాల, కళాశాలలో సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు సైబర్ భద్రత, ఆన్‌లైన్ గేమింగ్ వల్ల కలిగే నష్టాలు, ఓటీపీ మోసాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్లు వివిధ మార్గాల్లో ప్రజలను మోసం చేస్తున్నారని, ముఖ్యంగా విద్యార్థులు అపరిచిత వ్యక్తులతో ఆన్‌లైన్‌లో పరిచయాలు పెంచుకునేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరి తోనూ వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, పాస్ వర్డ్‌లు, ఓటీపీలు పంచుకోవద్దని తెలిపారు. ఆన్‌లైన్ గేమింగ్‌కు అలవాటు పడకుండా, తెలియని లింకులను క్లిక్ చేయకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. సైబర్ మోసానికి గురైనప్పుడు వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112కు సమాచారం అందించాలని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండటంతో పాటు, తమ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు కూడా ఈ విషయాలపై అవగాహన కల్పించాలని పోలీసులు సూచించారు.

బీబీనగర్ పోలీస్ స్టేషన్‌లో వార్షి క తనిఖీ నిర్వహించిన భువనగి రి డిఎస్పీ బి.రవీందర్

తెహెల్కా న్యూస్ భువనగిరి 27-10-2026

బీబీనగర్ పోలీస్ స్టేషన్‌ను భువ నగిరి డిఎస్పీ బి.రవీందర్ వార్షిక తనిఖీలో భాగంగా సందర్శించా రు.ఈ సందర్భంగా బీబీనగర్ ఇన్స్పెక్టర్ A.సూర్య నాయక్ డీఎస్పీకి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా డిఎస్పీ పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులు,కేసు ల దర్యాప్తు,పెండింగ్ కేసులు, క్రైమ్ వివరాలు,స్టేషన్ నిర్వహ ణ,సిబ్బంది విధులు,బీట్ వ్యవస్థ ఫిర్యాదుల స్వీకరణ తదితర అంశాలను సమీక్షించారు. కేసుల దర్యాప్తులో నాణ్యతా ప్రమాణా లనుపాటిస్తూ, ఆధారా లను శాస్త్రీ యంగా సేకరించి,ప్రతి కేసును సమ గ్రంగా దర్యాప్తు చేయాలని సూచించారు. పెండింగ్ కేసులను ప్రాధాన్యత క్రమంలో సమీక్షించి త్వరితగతి న పరిష్కరించాలని,కోర్టుకేసుల్లో సమన్వయంతో పనిచేస్తూ నింది తులకు చట్టపరమైన శిక్ష పడేలా దర్యాప్తును పకడ్బందీగా చేపట్టా లని అధికారులను ఆదేశించారు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల తో మర్యాదగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను సమర్థ వంతం గాపరిష్కరించేలా చర్యలు తీసు కోవాలని సూచించారు. స్టేషన్‌లోని రికార్డుల నిర్వహణ, CCTNSలో కేసుల వివరాల న మోదు,సీసీ కెమెరాల పనితీరు, పోలీస్ స్టేషన్ పరిసరాల పరిశు భ్రత, ఆయుధాలు మరియు ఇత ర ప్రభుత్వ ఆస్తుల భద్రతనుఎస్పీ పరిశీలించారు.సిబ్బంది విధుల్లో క్రమ శిక్షణ, సమయపాలన, అప్ర మత్తతను పాటిం చాలని సూచిం



చారు.శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం అప్రమత్తంగాఉండాల ని,నేరాల నివా రణకు బీట్ పోలీ సింగ్‌ను మరింత సమర్థవంతం గా నిర్వహిం చాలని సూచించారు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసా గిస్తూ, ప్రజల సమస్యలను తెలు సుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. సైబర్ నేరాలపై ,NDPS నేరాలపైన ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిం చాలని, ముఖ్యంగా OTP, UPI PIN, ATM PIN, CVV వంటి సున్నిత మైన సమాచారాన్ని ఎవరితోనూ పంచుకో కుండా ప్రజలకు అవగా హన కల్పించాలని సూచిం చారు. మహిళలు,పిల్లలు,వృద్ధుల భద్ర తకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాల ని ఆదేశించారు.ప్రజలతో సత్సంబంధాలుకొనసా గిస్తూ,ఫిర్యాదులపై తక్షణమే స్పందించి సమర్థవంతమైనపోలీ స్ సేవలు అందిం చాలని అధికా రులకు,సిబ్బందికి డిఎస్పీ సూచిం చారు.అనంతరం బీబీ నగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నూతనంగా ఏర్పాటుచేసిన షటి ల్ కోర్ట్ ను ఓపెన్ చేసి ఇన్స్పెక్టర్, Si లతో కాసేపు సరదాగా షటిల్ ఆడి,క్రీడలు పోలీసులకు శారీర కంగా, మానసికంగా దృడంగా ఉండడానికి ఉపయోగపడతా యి అని డీఎస్పీ పేర్కొన్నారు. ఈ వార్షిక తనిఖీ లో బీబీనగర్ ఇన్స్పెక్టర్ A.సూర్య నాయక్, ఎస్ఐ లు N.రమేష్, S.కృష్ణయ్య M.తేజం రెడ్డి లు పాల్గొన్నారు.

ఎల్.బి. నగర్ మరియు ఫతేహ్‌నగర్‌లో గంజాయి విక్రయ ముఠాను పట్టుకున్న తెలంగాణ ఈగిల్ ఫోర్స్

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్‌తెహెల్కా న్యూస్

తెలంగాణ: ఎల్.బి. నగర్, ఫతేహ్‌నగర్‌లోని ఒక నివాస గృహంలో గంజాయి విక్రయిస్తున్న ముఠాను తెలంగాణ ఈగిల్ ఫోర్స్ బృందం పట్టుకుంది. గంజాయి విక్రయాలు జరుగుతున్నాయనే నమ్మదగిన సమాచారం మేరకు, ఈగిల్ ఫోర్స్ బృందం ఆ ప్రాంతంలో దాడులు నిర్వహించి, షేక్ జాతెన్ బీబీ అనే 75 ఏళ్ల వృద్ధురాలిని అదుపులోకి తీసుకుంది. ఈ సోదాల్లో 41 చిన్న ప్యాకెట్లలో ప్యాక్ చేసిన 179.1 గ్రాముల గంజాయిని, 43,340 నగదును, ఒక మొబైల్ ఫోన్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.అధికారుల వివరాల ప్రకారం, ఈ సోదాల సమయంలో అక్కడకు వచ్చిన 70 మంది గంజాయి వినియోగదారులను గుర్తించారు. వీరిలో 66 మందికి నిర్వహించిన పరీక్షల్లో, గంజాయిలో ఉండే 'THC' (సైకోయాక్టివ్ సమ్మేళనం) ఉన్నట్లు నిర్ధారణ అయింది. పాజిటివ్‌గా తేలిన వారిలో ముగ్గురు మైనర్లు కూడా ఉన్నారని అధికారులు తెలిపారు.తదుపరి చర్యల్లో భాగంగా, 65 మందిని వ్యసన విముక్తి, పునరావాసం కోసం వివిధ కేంద్రాలకు తరలించారు. వీరిలో 45 మందిని గాంధీ హాస్పిటల్ పునరావాస కేంద్రానికి, 15 మందిని అమంగల్ పునరావాస కేంద్రానికి, ఐదుగురిని కొత్తూరు పునరావాస కేంద్రానికి పంపారు. విచారణలో భాగంగా, అదుపులోకి తీసుకున్న నిందితురాలిపై ఇప్పటికే మరో ఏడు కేసులు నమోదై ఉన్నట్లు తెలిసింది. ఈ ముఠాతో సంబంధం ఉన్న మరో ఐదుగురు వ్యక్తులు పరారీలో ఉన్నారు. గంజా యి సరఫరా ఎక్కడి నుండి జరుగుతోంది ,ఈ ముఠాతో ఇంకా ఎవరెవరికి సంబంధం ఉందనే కోణంలో ఈగిల్ ఫోర్స్ దర్యాప్తు కొనసాగిస్తోంది. పోలీసుల సమాచారం ప్రకారం, ఈ ఘటనపై 'నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (NDPS) యాక్ట్' 'జువెనైల్ జస్టిస్ యాక్ట్' కింద కేసు (క్రైమ్ నంబర్: 23/2026) నమోదు చేయబడింది. ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోంది; చట్టపరమైన ప్రక్రియ ద్వారా తదుపరి చర్యలు ఉంటాయి. మాదక ద్రవ్యాల విక్రయాలు లేదా ఇతర మాదకద్రవ్య



సంబంధిత కార్యకలాపాల గురించి సమాచారం తెలిస్తే, ప్రజలు టోల్-ఫ్రీ నంబర్ 1908కు కాల్ చేసి తెలియజేయాలని ఈగిల్ ఫోర్స్ కోరింది. తాజా వార్తల కోసం @pminews" అనుసరించండి. #హైదరాబాద్‌వార్తలు #రీల్స్ #నేరాలు #తెలంగాణ #ఈగల్‌ఫోర్స్

కేపీహెచ్‌బీ కాలనీలో విషాదం.. ఆర్థిక కష్టాలకు ముగ్గురి బలి!

-రెండేళ్ల చిన్నారితో సహా దంపతుల మృతి..
ఘటనపై పోలీసుల దర్యాప్తు

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ

అక్టోబర్ 27

హైదరాబాద్‌లోని కూకట్ పల్లి కేపీహెచ్‌బీ కాలనీలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపానికి గురైన పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి చెందిన దంపతులు నగరానికి వచ్చి కేపీహెచ్‌బీ కాలనీలో రమ్య గ్రౌండ్ సమీపంలోని ఎమ్ఐజి 69 లో తమ రెండేళ్ల చిన్నారితో కలసి నివాసం ఉంటు న్నారు. కుటుంబంలోని ముగ్గురు మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఆర్థిక ఇబ్బందులే మృతికి గల కారణమని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమ బెంగాల్ కు చెందిన గోపీనాథ్, సమత దంపతులు కేపీహెచ్‌బీ కాలనీ మూడో ఫేజ్‌లో నివాసం ఉంటున్నారు. వీరికి రెండేళ్ల చిన్నారి స్నిగ్ధ ఉంది. గోపీనాథ్ గచ్చిబౌలి ప్రాంతంలో ఓ హోటల్లో చెఫ్ గా పనిచేస్తున్నాడు. గత కొంతకాలంగా కుటుం బం ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నట్లు తెలుస్తో ంది. ఈ నేపథ్యంలోనే దంపతులు తమ చిన్నా రితో సహా బలవన్మరణానికి పాల్పడినట్లు పోలీసులు ప్రాథ మికంగా గుర్తించారు. ఘటనా స్థలంలో గోడపై రాసి ఉన్న సందేశం పోలీసుల దృష్టికి వచ్చింది. తమ మరణాలకు ఎవరూ బాధ్యులు కారని, ఈ ఘటనకు సంబంధించి ఇతరులను ప్రశ్నించి ఇబ్బందులకు గురిచేయవద్దని అందులో పేర్కొన్నట్లు సమాచారం. ఆర్థిక ఇబ్బందులే తమ నిర్ణయానికి కారణమని వారు రాసినట్లు పోలీసులు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతికి గల కారణాలు సేకరించి కేసు నమోదు చేసుకొని మృతదేహాలను



పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలిం చారు. ఘటనకు దారితీసిన పరిస్థితులు, కుటుంబ ఆర్థిక సమస్యల నేపథ్యం తదితర అంశాలపై పోలీసు లు దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం నివేదిక, ఇతర ఆధారాల ఆధారంగా పూర్తి వివరాలు తెలుస్తాయని పోలీసులు పేర్కొన్నారు.

కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తా బండి రమేష్

-విద్యార్థులకు మెరుగైన వసతుల కల్పనకు బసంతి ఫౌండేషన్ సహకారం

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ

అక్టోబర్ 27

కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిం చేందుకు తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శ్రీ బండి రమేష్ గారు చొరవ తీసుకున్నారు. కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటయ్య కళాశాలలో సీలింగ్ ఫ్యాన్లు, ఫర్నిచర్ కొరతతో పాటు పాత భవనం కారణంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను బండి రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన ఆయన, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు బసంతి ఫౌండేషన్ చైర్మన్ అజయ్ తో మాట్లాడి, కళాశాలకు సీలింగ్ ఫ్యాన్లు, ఫర్నిచర్‌తో పాటు విద్యార్థుల కోసం 1,500 గ్లాస్ వాటర్ బాటిళ్లు అందించేలా చొరవ తీసుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లా డుతూ, తన విజ్ఞప్తికి వెంటనే స్పందించి విద్యార్థుల అవసరాలకు సహకారం అందించిన బసంతి ఫౌండేషన్ చైర్మన్ అజయ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్య త్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా మరింత మంది విద్యార్థులకు అండగా నిలవాలని ఆకాంక్షిం చారు. కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం పాతదై శిథిలావస్థకు చేరుకో వడంతో విద్యా ర్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కళాశా లలో ప్రవేశాల కోసం వేలాది మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటున్నప్పటికీ, ప్రస్తుతం సుమారు 1,500 మంది విద్యార్థులకు మాత్రమే అడ్మిషన్లు కల్పించే పరిస్థితి ఉందని ప్రిన్సిపాల్ శ్రీ వెంకటయ్య తన దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడం, విద్యాసంస్థలను బలోపేతం చేయ డం, మరింత మంది విద్యార్థులకు విద్యావకాశాలు కల్పించడం లక్ష్యంగా కళాశాల స్థల సమస్యను ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని బండి రమేష్ తెలిపారు. నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు, ప్రభుత్వ సహకారంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, దాతల సహకారం తీసుకునే అవకాశాలపై కూడా కృషి



చేస్తానని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు విద్యే పునాది అని పేర్కొన్న బండి రమేష్, ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కూకట్‌పల్లి నియోజ కవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను మంజూరు చేసిన విషయాన్ని ఈ సందర్భం గా ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూని యర్ కళాశాల లెక్చరర్లు, సిబ్బంది, విద్యార్థు లతో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము వేణు, చున్ను పాషా, సప్పిడి భాస్కర్, తూము సంతోష్, శంకర్, రఘు, పుష్పారెడ్డి, జ్యోతి, సోను, రమణ, నళినీకాంత్, వాసు, హుస్సేన్, బాలరాజు, అక్బర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



బంగారం ధరలు



manepally®
Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES

24 kt	₹	1,43,290	10gms
22 kt	₹	1,31,350	10gms
SILVER	₹	1,99,900	1kg

Contact: 6309 111299 | 99120 10888

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం

-ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి -
ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.



ఎల్బీనగర్,అక్టోబర్ 27,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

హైదరాబాద్ -రంగారెడ్డి -మహబూబ్ నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.ఎల్బీనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని పి అండ్ టీ కాలనీ చౌరస్తా వద్ద జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని,ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ సీనియర్ నాయకులు బిచినేపల్లి వెంకటేశ్వరరావు,రమేష్ ముదిరాజ్,శ్రీశైలం యాదవ్,శైలజ, కొత్త రవీందర్ రెడ్డి,సుధీర్ గౌడ్,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మన్సూరాబాద్ డివిజన్ వివేకానంద నగర్ ఫేజ్--2 వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం.

ఎల్బీనగర్,అక్టోబర్ 27,తెహెల్కా న్యూస్ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.



మన్సూరాబాద్ డివిజన్ వివేకానంద నగర్ ఫేజ్--2 వెల్ఫేర్ అసోసియేషన్ నూతనం గా ఎన్నికైన అధ్యక్షులు చెరుకూరి కిరణ్ కుమార్ కి, ప్రధాన కార్యదర్శి ఇర్రి.విజయ భాస్కర్ రెడ్డి కి, కోశాధికారి బుర్రి మధుసూదన్ రెడ్డి కి, అలాగే నూతన కార్యవర్గ సభ్యులందరికీ హృదయపూర్వక శుభాకా ంక్షలు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం కాలనీ అభివృద్ధికి, కాలనీవాసుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాము. కాలనీలోని సమస్యల పరిష్కారానికి, మౌలిక సదుపా యాల మెరుగుదలకు నూతన కార్యవర్గం విశేష కృషి చేయాలని ఆశిస్తు న్నాము.నూతన కార్యవర్గం తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహి స్తూ, వివేకానంద నగర్ ఫేజ్--2 అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మరోసారి అందరికీ శు భాకాంక్షలు తెలియజేస్తున్నాము.

పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి - దుండిగల్ పురపాలక తొలి చైర్ పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ

కుత్బుల్లాపూర్ : అక్టోబర్ 27 : తెహెల్కా న్యూస్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ భౌరంపేట్ డివిజన్ మల్లంపేట్ సాయి బాలాజీ కాలనీలోని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారాస అభ్యర్థి విజయానికి కాలనీ సభ్యులు పార్టీ నాయకులు కృషి చేయాలని దుండిగల్ పురపాలక తొలి చైర్ పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సాయి బాలాజీ కాలనీలోనీ నాయకులు కాలని సభ్యుల నమోదు ప్రక్రియ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. అర్హులైన పట్ట భద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా కార్యకర్తలు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, మాదాస్ వెంకటేష్, మాజీ ఉప సర్పంచ్ రాఘవేందర్ గౌడ్, బీఆర్ఎస్ సర్కిల్ వైస్ ప్రెసిడెంట్ శామీర్పేట్ రంగయ్య, మాజీ వార్డు సభ్యులు బాల కృష్ణ, నాయ కులు అశోక్, బీఆర్ఎస్వి నాయకులు కుంట్ల మనీష్, మరియు కాలనీ సభ్యులు, జైవీర్, భూపాల్, శ్రవణ్, రమేష్, సుంకన్న, లక్ష్మీనారాయణ, రాజేందర్ రెడ్డి, దశరథ్ మరియు తదితరులు పాల్గొన్నారు...

అనాజిపురం గ్రామంలో పి ఎ సి ఎస్ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



తెహెల్కా న్యూస్ భువనగిరి27-10-2026

అనాజిపురం గ్రామంలో పిఎసి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్లకొనుగోలు కేంద్రాన్నిఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి ప్రా రంభించడం జరిగింది. ఈ కార్య క్రమంలో అనాజిపురం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గోగు శ్రీనివాస్,మాజీ సర్పంచ్ ప్రేమల త మల్లేశం, మాజీ ఎంపీటీసీ గు నుగుంట్ల కల్పనా శ్రీనివాస్,అనా జిపురం మాజీ ఉపసర్పంచ్ మై లారం వెంకటేష్,అనాజిపురం వార్డు మెంబర్లు బొల్లెపల్లి అశోక్, ఎండి షాబుద్దీన్,ఎండి హజార్, తెల్జీరి వెంకటేష్ ,మొగిలిపాక శివ తదితరులు పాల్గొన్నారు.

ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలి-ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.



తెహెల్కా న్యూస్ భువనగిరి27-10-2026

ఏఐసీసీ పిలుపు మేరకు నవంబ ర్ 1న నిర్వహించనున్న ఓటు బచావో దేశ్ బచావో నినాదంతో ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయ వంతం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అధ్యక్షతన భువన గిరిలోని వివేరా హోటల్‌లో జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR)లో అక్రమాలు, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ,సీఈసీ జ్ఞానేష్ కుమార్,ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజీనామా చేయా లని డిమాండ్ చేస్తూ,లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నా యకత్వంలో నవంబర్ 1న ఢిల్లీ లో నిర్వహించనున్న భారీ ర్యాలీ ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ఏఐసీసీ పరిశీలకులు,కాంగ్రె స్ నాయకులు పాల్గొన్నారు.

సుమంగళిఫంక్షన్ హాల్లో టైమ్స్ కాలేజీ ఫ్రెషర్స్ ఫేర్వెల్ పార్టీ



తెహెల్కా న్యూస్ భువనగిరి 27-10-2026

యాదాద్రి భువనగిరి భువనగిరి పట్టణంలోని టైమ్స్ కాలేజీలో ని ర్వహి ంచిన ఫ్రెషర్స్ ఫేర్వెల్ పార్టీ సుమంగళిఫంక్షన్ హాల్ లో నిర్వ హిం చారు. ముఖ్యఅతిథిగా భువనగిరి సీఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పిల్లలు డ్రగ్స్ బారిన పడ కుండా అలాగే వారి కెరియర్ పాడు చేసుకోకుండా మంచి మార్గంలో నడవాలని శ్రద్ధతో చదువుకోవా లని సీఐ అన్నారు.ఈకార్యక్రమంలో అవినాష్,కర స్పాండెంట్ వెంకన్న ప్రిన్సిపల్ రఫిక్,సత్యనారాయణ గణేష్, ప్రదీప్, శిరీష, రమేష్, మారుతి చంద్రశేఖర్, నిషిత, నికిత, సుమ ప్రతిభ, అంజి, విద్యార్థిని విద్యార్థు లు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

నవంబర్ 5న కరీంనగర్ లో మహా ర్యాలీ

- సర్ పేరిట కాంగ్రెస్, విపక్షాలు చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొడదాం.
- బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ నేతల భేటీలో కేంద్ర మంత్రి బండి సంజయ్ వెల్లడి.



తెహెల్కా న్యూస్ అక్టోబర్ 27 కరీంనగర్ ప్రతినిధి :

'సర్' పేరుతో నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని కూల్చి విదేశీ శక్తులతో కలిసి దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కాంగ్రెస్, సీజేపీ, ఆప్ సహా చేస్తున్న కుట్రలకు వ్యతిరే కంగా ఈనెల 5న కరీంనగర్ లో ''ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిద్దాం – అరాచకత్వాన్ని అంతం చేద్దాం'' పేరిట భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో వేలాది మందితో 'మహా ర్యాలీ' నిర్వహిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామ చంద్రరావుతోపాటు జాతీయ ప్రతినిధులు కూడా ఈ ర్యాలీకి హాజరవుతారని తెలిపారు. దేశమంతా చర్చ జరిగేలా వినూత్న రీతిలో ర్యాలీ నిర్వహిస్తామని చెప్పారు. మంగళవారం నగరంలోని లోని శుభమం గళ కన్వెన్షన్ లో బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ ఏర్పాట్లు, జన సమీకరణపై కేంద్ర మంత్రి బండి సంజయ్ పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓట్లను తొలగించారంటూ కాంగ్రెస్, విపక్ష కూటమి నేతలు విష ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిం చేందుకు యత్నిస్తున్నాయన్నారు. ఈ 13 కోట్లలో సుమారు 2.8 కోట్ల మంది మరణించారని, దాదాపు 3 కోట్ల మంది క్షేత్రస్థాయి పరిశీలనలో అడ్రస్‌లలో అందుబాటులో లేక పోగా, 6.3 కోట్ల మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినట్లు గణాంకాలు తెలుపుతు న్నాయన్నారు. మరో కోటి మంది ఓటర్ల పేర్లు రెండు, మూడు చోట్ల ఓటర్ లిస్టులో నమోదు చేసుకున్నారని, చనిపోయిన ఓటర్లను ఓటర్ జాబితా నుండి తొలగించాలా ? వద్దా అని ప్రశ్నించారు. మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు చనిపోయి ఏళ్లు దాటినా ఇంకా ఓటర్ జాబితాలో ఆయన పేరు ఉండగా, సర్ ప్రక్రియలో భాగంగా ఆయన పేరును తొలగించారు ఇందులో తప్పేముందన్నారు.అట్లాగే డూప్లికేట్ ఓట్లను తొలగిస్తే రాద్దాంతమెందుకు చేస్తున్నారో, అట్లాగే విదేశాల నుండి అక్రమంగా వలస వచ్చి ఓటర్లుగా నమోదైన రోహింగ్యాల ఓట్లను తొలగిస్తే తప్పేముందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ వంటి పార్టీలు హైదరాబాద్ లో రోహింగ్యాల ఓట్లతోనే గెలుస్తూ వస్తున్నాయని, మహేశ్వరం నియోజకవర్గంలో దాదాపు 40 వేలకు పైగా రోహింగ్యాలు ఓటర్లుగా నమోదై బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించగా, పాతబస్తీలో మజ్లిస్ పార్టీ సైతం రోహింగ్యాలు, డూప్లికేట్ ఓట్లు, మరణించిన వారి ఓట్లతోనే గెలుస్తూ వస్తోందన్నారు. నాటి కేసీఆర్ ప్రభుత్వంతోపాటు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం సైతం రోహింగ్యాలకు రేషన్ కార్డు, ఇండ్లుసహా ప్రభుత్వ పథకాల లబ్ధి కల్పిస్తూ అర్హులైన ఇతర ఓటర్లకు అన్యాయం చేశాయన్నారు. సర్ ప్రక్రియలో భాగంగా రోహింగ్యాల ఓట్లను ఎన్నికల సంఘం తొలగిస్తుంటే ఆయా పార్టీలు తట్టుకోలేక మోదీ ప్రభుత్వంపై అభాండాలు వేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థలను ధ్వంసం చేసేందుకు కుట్రలు చేస్తున్నాయన్నారు. ఎన్నికల్లో మోదీని ఎదుర్కొనే శక్తి లేక కాంగ్రెస్ కూటమి ఈ కుట్రలకు సిద్ధమైందని, విపక్షాల కుట్రలను తిప్పికొ ట్టేందుకు ప్రజలకు వాస్తవాలు చెప్పేందుకు ఈనెల 5న కరీంనగర్ లో 'లోక్ తంత్ర బచావో–అరాచకత హఠావో' పేరిట వేలాది మందితో కనీవినీ ఎరగని రీతిలో వినూత్న రీతిలో దేశవ్యాప్తంగా చర్చ జరిగేలా మహా ర్యాలీ నిర్వహిద్దామన్నారు.కేంద్ర ప్రభుత్వ లబ్దిదారులతోపాటు విద్యార్థులు, యువత, లాయర్లు, ఇంజనీర్లు, మేధావులు, డాక్టర్లుసహా అన్ని వర్గాల ప్రజలను ఈ ర్యాలీలో భాగస్వాములను చేయాలని, కరపత్రాలు రూపొందించి ఇంటింటికీ పంపి ప్రజలను చైతన్యం చేయాలని, ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని పోలింగ్ బూత్ లవారీగా సమావేశాలు నిర్వహించి మహా ర్యాలీకి హాజరయ్యేలా ఏర్పాట్లు చేయాలని పిలుపునిచ్చారు. అందుకు అవసరమైన రవాణా, వసతి సౌకర్యాలను కల్పించాలని, వినూత్న రీతిలో కనీవినీ ఎరగని విధంగా మహా ర్యాలీ నిర్వహించి దేశవ్యాప్తంగా చర్చ జరిగేలా చేయాలని పిలుపనిచ్చారు పార్లమెంట్ నియో జకవర్గ పరిధిలోని మండలాధ్యక్షులు, మండల ఇంఛార్జీలుసహా ముఖ్య నేతలు హాజరైన ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు ఆంటోనీరెడ్డి, కరీం నగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు సాయిని మల్లేశం, రెడ్డబోయిన గోపి, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, పార్టీ సీనియర్ నేతలు కోమల ఆంజనేయులు, నల్లాల ఓదెలు, చెన్నమనేని వికాస్ రావు, మోహన్ రెడ్డి, గంగాడి క్రిష్ణారెడ్డి, బోయినిపల్లి ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఆస్తిపన్ను వసూళ్లు, భువన్ సర్వేను వేగవంతం చేయాలి

- నగర పాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్.



తెహెల్కా న్యూస్ అక్టోబర్ 27 కరీంనగర్ ప్రతినిధి

బల్దియా ఆధార మార్గాలను మరింత మెరుగు పర్చాల్సిన అవసరం ఉందని రెవెన్యూ విభాగం అధికారులు, సిబ్బందికి కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశాలు జారీ చేశారు.నగరపాలక సంస్థ కార్యాల యంలో బుధవారం రెవెన్యూ విభాగం ఆర్వోలు, ఆర్ఐ లు, వార్డు అధికారులు సిబ్బందితో సమీక్షా సమావేశం జరిగింది. సీడీఎంఏ ఆదేశాల మేరకు సమీక్షా సమావేశంలో భువన్ ఆప్ సర్వే, ఆస్తిపన్నులు, బల్దియా షాపుల అద్దెలు తదితర అంశాలపై సుదీర్ఘం గా చర్చించారు. నగరపాలక సంస్థ పరిదిలోని పెండింగ్ అసెస్మెంట్ల భువన్ ఆప్ సర్వే మ్యాపింగ్ పై వార్డు అధికారులకు దిశానిర్దేశం చేశారు. భువన్ ఆప్ సర్వే ను నిర్దేశిత గడువులోగా పక్కా ప్రణాళికలతో పూర్తి చేసేలా చర్యలు తీసు కోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో ఆస్తిపన్నుల వసూళ్లను వేగవంతం చేయడంతో పాటు, పెండింగ్ అసెస్మెంట్ల భువన్ ఆప్ సర్వేను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రెవెన్యూ విభాగం అధి కారులు, వార్డు అధికారులకు సూచించారు. సీడీఎ ంఏ ఆదేశాల మేరకు రేపటి నుండి పెండింగ్ లో ఉన్న అసెస్మెంట్ల భువన్ సర్వేను చేపట్టాలన్నారు. పెండింగ్ లిస్టు ఆధారంగా వార్డు అధికారులు ఫోన్ కాల్ ద్వారా సమాచారం అందించి సర్వే చేపట్టా లన్నారు. భువన్ మ్యాపింగ్ సర్వేలో నివాస గృహాల స్ట్రక్చర్ ఫొటోతో పాటు డాక్యుమెంట్స్ అప్ లోడ్ చేయాలన్నారు. అంతే కాకుండా నగరపాలక సంస్థ ఆస్తిపన్నుల వసూళ్ళను టార్గెట్ ప్రకారం వంద శాతం పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. రెసిడెన్షియల్ తో పాటు కమర్షియల్ ఆస్తి పన్నులను పూర్తిగా వసూలు చేయాలని ఆదేశించారు. నగరపాలక సంస్థ కు చెందిన షాపుల అద్దెలను కూడ పూర్తి స్థాయిలో వసూళ్లు చేయాలని విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తే తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నగర ప్రజలు భువన్ ఆప్ సర్వేపై ఎలాంటి ఆంధోళన చెందవద్దని ప్రస్తుతం ఉన్న ఆస్తిపన్నులో ఎలాంటి మార్పు ఉండదన్నారు. ప్రస్తుతం ఉన్న నివాస స్ట్రక్చర్ ప్రకారం ఉన్న ఆస్తి పన్ను మాత్రమే ఉంటుందని ప్రస్తుతం ఉన్న స్ట్రక్చర్ కాకుండా ఎదైనా అదనంగా స్ట్రక్చర్ ఉంటే మాత్రం మ్యాపింగ్ ద్వారా ఆస్తిపన్ను రివిజన్ అయ్యే అవకాశం ఉందన్నారు. నగర ప్రజలు 2026-2027 ఆర్థిక సంవత్సరం ఆస్తిపన్నులను సకాలంలో చెల్లించి నగరపాలక సంస్థ అభివృద్ధికి సహకరించాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కమీషనర్ ఆయాజ్, డిప్యూటీ కమీషనర్లు వేణు మాధవ్, ఖాధర్ మోహియోద్దిన్, ఆర్వోలు, ఆర్ఐ లు, వార్డు అధికారులు పాల్గొన్నారు.

రాజంపేట అన్నదమ్ములకు టీఆర్ఎస్‌లో కీలక పదవులు

-జిల్లా యువజన ప్రధాన కార్యదర్శిగా జొన్నల రాము.. సోషల్ మీడియా అధ్యక్షుడిగా జొన్నల వినోద్ కుమార్

-ఒకే పార్టీలో అన్నదమ్ములకు పదవులు.. హర్షం వ్యక్తం చేస్తున్న స్నేహితులు, స్థానికులు



తెహెల్కా న్యూస్అక్టోబర్ 27 రాజంపేట/కామారెడ్డి ప్రతినిధి:

కామారెడ్డి జిల్లా రాజంపేట మండల కేంద్రానికి చెందిన జొన్నల రాము, జొన్నల వినోద్ కుమార్ అన్నదమ్ములకు తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీలో కీలక పదవులు లభించాయి. పార్టీ అధ్యక్షు రాలు కవిత వారిద్దరిపై నమ్మకంతో ఈ బాధ్య తలను అప్పగించారు. జొన్నల రామును కామా రెడ్డి జిల్లా టీఆర్ఎస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా, జొన్నల వినోద్ కుమార్‌ను జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడిగా నియమిం చారు. ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ములు ఒకే పార్టీలో వేర్వేరు బాధ్యతలు చేపట్టడం పట్ల వారి స్నేహితులు, స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నా రు. 13 ఏళ్లుగా పార్టీ కార్యకలాపాల్లో. జొన్నల రాము, జొన్నల వినోద్ కుమార్ గత 13 సంవత్సరాలుగా కవిత నాయకత్వంలో జాగృతి కార్యక్రమాలతో పాటు పార్టీ కార్యకలాపాల్లో చురు కుగా పాల్గొంటున్నట్లు తెలిపారు. పార్టీ అభివృద్ధికి, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించేం దుకు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. తనను జిల్లా యువజన ప్రధాన కార్యదర్శిగా నియమిం చినందుకు పార్టీ అధ్యక్షురాలు కవితకు జొన్నల రాము హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన కామారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు గైని శ్రీనివాస్ గౌడ్, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి సంపత్ గౌడ్, రాష్ట్ర యువజన అధ్యక్షుడు శివారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తా జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడిగా నియ మితుడైన జొన్నల వినోద్ కుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కవితకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా, నియోజకవర్గ స్థాయి లో పార్టీ బలోపేతానికి తన వంతు సహ కారం అంది స్తానని పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. రాజంపేట మండలానికి చెందిన అన్నదమ్ములకు పార్టీ పదవులు లభించ డంతో వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు, స్థాని కులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నూతన బాధ్య తల్లో వారు విజయ వంతంగా పనిచేసి ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షిస్తున్నారు.

బిజినెస్

టాటా సన్స్‌లో ముదురుతున్న వివాదం.. చంద్రశేఖరన్ పునర్నియామకంపై నోయెల్ టాటా అభ్యంతరం



టాటా గ్రూప్‌లో కీలక పదవి చుట్టూ వివాదం మరింత ముదిరింది. టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా ఎన్. చంద్రశేఖరన్ పునర్నియామకాన్ని టాటా ట్రస్ట్స్ చైర్మన్ నోయెల్ టాటా మరోసారి సవాలు చేశారు. బోర్డు సమావేశంలో అనుసరించిన విధానంపై అభ్యంతరాలు వ్యక్తం చేశారు. టీవీఎస్ మోటార్‌తో చంద్రశేఖరన్ కుటుంబానికి చెందిన సంస్థకు ఉన్న వ్యాపార సంబంధాల గురించి బోర్డుకు ముందే సమాచారం ఇచ్చారా? అని నోయెల్ ప్రశ్నించారు. ఈ అంశాలపై వివరణ ఇవ్వడంతోపాటు కీలక పత్రాలను ఏడు రోజుల్లో అందించాలని కోరారు. పునర్నియామకంపై అభ్యంతరాలు అక్టోబర్ 26న టాటా సన్స్ కంపెనీ కార్యదర్శి సుప్రకాశ్ ముఖోపాధ్యాయకు నోయెల్ ఎనిమిది పేజీల లేఖ రాశారు. సెప్టెంబర్ 17న చంద్రశేఖరన్ పునర్నియామకానికి ఆమోదం తెలుపుతూ తీసుకున్న నిర్ణయం చెల్లదని అందులో పేర్కొన్నారు. సమావేశ ఎజెండాలో ఈ అంశాన్ని స్పష్టంగా చేర్చలేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. అవసరమైన ఎంపిక కమిటీని ఏర్పాటు చేయలేదని, ఓటింగ్ ప్రక్రియలోనూ నిబంధనలు పాటించలేదని ఆరోపించారు. టీవీఎస్ మోటార్ లావాదేవీలపై ప్రశ్నలు చంద్రశేఖరన్ భార్య లలిత, కుమారుడు ప్రణవ్ డైరెక్టర్లుగా ఉన్న హన్నో వన్ వేర్‌హౌసింగ్ సంస్థతో టీవీఎస్ మోటార్‌కు వ్యాపార సంబంధాలున్నట్లు వార్తలు వచ్చాయి. హోసూరు సమీపంలో 17.41 ఎకరాల భూమిని 29 ఏళ్లకు లీజుకు తీసుకుని, సుమారు రూ.106 కోట్లతో భవన నిర్మాణం చేపడుతున్నట్లు సమాచారం.

కొత్తగా రూ.1,000 నోటు వస్తోందా? వైరల్ వార్తలపై కేంద్రం కీలక ప్రకటన



దేశంలో కొత్తగా రూ.1,000 నోటు విడుదల కానుందంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై కేంద్ర ప్రభుత్వానికి చెందిన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) ఫ్యాక్ట్ చెక్ విభాగం స్పందించింది. ఈ వార్తల్లో నిజం లేదని, అవన్నీ నకిలీ ప్రచారాలని స్పష్టం చేసింది. కొత్త రూ.1,000 నోటు విడుదలపై 'రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' (ఆర్‌బీఐ) ఎలాంటి ప్రకటన చేయలేదని వెల్లడించింది.ఇటీవల ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల్లో పసుపు రంగులో ఉన్నట్లు కనిపించే రూ.1,000 నోటు చిత్రాలు వైరల్ అయ్యాయి. కొత్త నోటును ఇప్పటికే విడుదల చేశారని, మరికొందరు నిర్దిష్ట తేదీన అందుబాటులోకి రానుందని ప్రచారం చేశారు. దీంతో కొత్త నోటు వస్తుందా? అంటూ నెటిజన్లలో చర్చ మొదలైంది.ఈ నేపథ్యంలో పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం ఎక్స్ వేదికగా వివరణ ఇచ్చింది. కొత్త రూ.1,000 నోటు విడుదలైందంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా తప్పని పేర్కొంది. ఇలాంటి వార్తలను నమ్మే ముందు అధికారిక సమాచారాన్ని పరిశీలించాలని, నిర్ధారణ కాని పోస్టులను ఇతరులకు షేర్ చేయవద్దని ప్రజలకు సూచించింది.ప్రస్తుతం దేశంలో ఆర్‌బీఐ మహాత్మా గాంధీ (న్యూ) సిరీస్‌లో రూ.10, రూ.20, రూ.50, రూ.100, రూ.200, రూ.500 నోట్లు చెలామణిలో ఉన్నాయి. 2016 నవంబర్ 8న కేంద్ర ప్రభుత్వం పెద్ద నోట్ల రద్దును ప్రకటించినప్పుడు అప్పటివరకు చెలామణిలో ఉన్న పాత రూ.500, రూ.1,000 నోట్లు చట్టబద్ధమైన చెల్లింపుల హోదాను కోల్పోయాయి. అనంతరం కొత్త డిజైన్‌తో రూ.500 నోటును ప్రవేశపెట్టారు. అయితే, రూ.1,000 నోటును తిరిగి చెలామణిలోకి తీసుకురాలేదు.దాని స్థానంలో ప్రవేశపెట్టిన రూ.2,000 నోటును కూడా ఆర్‌బీఐ 2023 మేలో చెలామణి నుంచి ఉపసంహరించుకునే ప్రక్రియను ప్రకటించింది. కాబట్టి కొత్త రూ.1,000 నోటుపై అధికారిక ప్రకటన వచ్చిందంటూ ప్రచారం చేసే పోస్టులను ప్రజలు నమ్మవద్దని అధికారులు సూచిస్తున్నారు.

ఏఐపై భారీ పెట్టుబడులు.. 60,000 మంది ఉద్యోగులకు మైక్రోసాఫ్ట్ వాలంటరీ ఎగ్జిట్ ఆఫర్!



టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ తమ ఉద్యోగులకు ఒక కీలకమైన ఆఫర్‌ను ప్రకటించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారీగా పెట్టుబడులు పెడుతున్న నేపథ్యంలో, ఖర్చులను నియంత్రించే దుకు సుమారు 60,000 మంది ఉద్యోగులకు స్వచ్ఛంద నిష్క్రమణ పథకాన్ని (వాలంటరీ ఎగ్జిట్ ఆఫర్) అందుబాటులోకి తెచ్చింది. భారత్, అమెరికా, కెనడా, యూకేలలోని అర్హులైన ఉద్యోగులకు ఈ అవకాశం కల్పించింది.సోమవారం కంపెనీ చీఫ్ పీపుల్ ఆఫీసర్ అమీ కోల్‌మన్ ఈ విషయాన్ని ఉద్యోగులకు ఒక అధికారిక బ్లాగ్ పోస్ట్ ద్వారా తెలియజేశారు. ఇది పరిమిత కాల ఆఫర్ అని, అర్హులైన ఉద్యోగులు ఆర్థిక మద్దతు, కెరీర్ ప్లానింగ్ వనరులతో కంపెనీ నుంచి వైదొలగవచ్చని ఆమె పేర్కొన్నారు. లెవల్ 70, అంతకంటే తక్కువ స్థాయిలో ఉన్న ఉద్యోగులు దీనికి అర్హులు. దాదాపు 2,23,000 మంది ఉద్యోగులున్న మైక్రోసాఫ్ట్‌లో ఇది సుమారు 27 శాతం మందికి వర్తించనుంది.అయితే, ఈ ఆఫర్ అన్ని విభాగాలకు వర్తించదు. కంపెనీ వ్యాపార ప్రాధాన్యతలను బట్టి కొన్ని టీమ్‌లకు మాత్రమే దీన్ని అందిస్తున్నారు. కోపైలట్, కోర్‌ఏఐ, విండోస్, ఎక్స్‌బాక్స్, ఫైనాన్స్, హెచ్‌ఆర్ వంటి విభాగాలు ఈ జాబితాలో ఉన్నాయి. అదే సమ యంలో మార్కెటింగ్, కమర్షియల్ బిజినెస్, సెక్యూ రిటీ వంటి కొన్ని టీమ్‌లను దీని నుంచి మినహా యించారు.ఏఐ కంప్యూటింగ్, క్లౌడ్ సామర్థ్యాన్ని పెంచేందుకు మైక్రోసాఫ్ట్ డేటా సెంటర్లపై భారీగా ఖర్చు చేస్తోంది. 2026 క్యాలెండర్ సంవత్సరంలో దాదాపు 175 బిలియన్ డాలర్ల మూలధన వ్యయం చేయనున్నట్లు అంచనా. ఈ భారీ పెట్టుబడులను సమన్వయం చేసుకునేందుకే కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఆఫర్‌ను స్వీకరించే ఉద్యోగులు డిసెంబర్‌లోగా తమ నిర్ణయాన్ని తెలియ జేయాల్సి ఉంటుంది. అంగీకరించిన వారు డిసెంబర్ 31న కంపెనీ నుంచి నిష్క్రమిస్తారు. ఈ ఏడాది జులైలో మైక్రోసాఫ్ట్ సుమారు 4,800 మంది ఉద్యోగులను తొలగించిన విషయం తెలిసిందే. అమెరికా వెలుపల భారత్‌లోనే మైక్రోసాఫ్ట్‌కు అత్యధిక ఉద్యోగులు ఉన్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడి ఉద్యోగులపై ఈ నిర్ణయం ప్రభావం చూపనుంది. ఇది తప్పనిసరి తొలగింపు కానప్పటికీ, ఏఐ భవిష్యత్తుకు అనుగుణంగా కంపెనీ తన వర్క్‌ఫోర్స్‌ను పునర్‌వ్యవ స్థీకరించుకోవడంలో ఇదొక కీలకమైన అడుగుగా టెక్ నిపుణులు భావిస్తున్నారు.

భారత మిడిలార్డర్‌లో ఆరోగ్యకరమైన పోటీ: నితీశ్ రెడ్డి



భారత జట్టు మిడిలార్డర్ బ్యాటర్ల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉందని ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి తెలిపాడు. ఒకరు పరుగులు సాధిస్తే మరొకరు స్ఫూర్తి పొందుతారని, అవకాశం వచ్చినప్పుడు తామూ రాణించాలనే పట్టుదల పెరుగుతుందని పేర్కొన్నాడు. జట్టు విజయాల్లో ఇలాంటి పోటీ కీలక పాత్ర పోషిస్తుందని వివరించాడు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న ఐదు టీ20ల సిరీస్‌లో భారత మిడిలార్డర్ అద్భుతంగా రాణిస్తోంది. తొలి మ్యాచ్‌లో 226 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడంలో, రెండో మ్యాచ్‌లో క్లిష్ట పరిస్థితుల్లో 181 పరుగుల లక్ష్యాన్ని అందుకోవడంలో కీలక పాత్ర పోషించింది. మూడో టీ20కి ముందు నితీశ్ మాట్లాడుతూ.. "జట్టులో పోటీ తప్పకుండా ఉంటుంది. అయితే అది ఆరోగ్యకరమైన పోటీగా ఉండాలి. నమన్ లేదా తిలక్ పరుగులు సాధిస్తే.. నా వంతు అవకాశం కోసం నేను ఎదురుచూస్తాను. వారు విఫలమైనప్పుడు నేను పరుగులు చేస్తే.. తర్వాత తమకు అవకాశం రావాలని వారు ఆశిస్తారు. టీమ్ గేమ్ ఎదిగేది ఇలాగే. ఆరోగ్యకరమైన పోటీ అంటే ఇదే" అని పేర్కొన్నాడు. న్యూజిలాండ్ పరిస్థితులకు అనుగుణంగా ఆడటమే భారత జట్టు విజయాలకు ప్రధాన కారణమని నితీశ్ తెలిపాడు. "ప్రస్తుత పరిస్థితులపై దృష్టి పెట్టడం, మ్యాచ్ పరిస్థితులను సరిగ్గా అంచనా వేయడం ముఖ్యం. భారత్‌లో చాలా క్రికెట్ ఆడినా.. న్యూజిలాండ్‌లో పరిస్థితులు భిన్నంగా ఉంటాయి. ఇక్కడి పరిస్థితులను అర్థం చేసుకుని, మన బలాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలి" అని వివరించాడు.

మా ప్లాన్ చాలా సింపుల్.. వైభవ్ తో ఓపెనింగ్ పై అభిషేక్ శర్మ ఆసక్తికర వ్యాఖ్యలు



న్యూజిలాండ్‌పై ఆకాశమే హద్దుగా చెలరేగి, కేవలం 38 బంతుల్లోనే 113 పరుగులు సాధించి టీమిండియాకు చిరస్మరణీయ విజయాన్ని అందించిన తర్వాత, యువ సంచలనం అభిషేక్ శర్మ తన విధ్వంసక ఇన్నింగ్స్ వెనుక ఉన్న అసలు రహస్యాన్ని పంచుకున్నాడు. తాను, మరో ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ ఎలాంటి ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా ఆడటమే తమ ప్రణాళిక అని, ముఖ్యంగా పవర్‌ప్లేను సద్వినియోగం చేసుకోవాలని ముందే నిర్ణయించుకున్నామని తెలిపాడు. మ్యాచ్ అనంతరం 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు అందుకున్న అభిషేక్ తన మనసులోని మాటలను వెల్లడించాడు. న్యూజిలాండ్ పర్యటనలో భాగంగా వెల్లింగ్‌టన్‌లోని హెన్రీ స్టేడియంలో జరిగిన మూడో టీ20లో టీమిండియా 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 198 పరుగుల భారీ స్కోరు చేసింది. అనంతరం 199 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్, అభిషేక్ శర్మ (38 బంతుల్లో 113; 9 ఫోర్లు, 11 సిక్సర్లు) సునామీ సెంచరీతో కేవలం 13.2 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఈ విజయంతో 5 మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ 3-0 తేడాతో కైవసం చేసుకుంది.తన ఇన్నింగ్స్ గురించి అభిషేక్ శర్మ మాట్లాడుతూ, "మా ప్లాన్ చాలా సింపుల్. నేను, వైభవ్ స్వేచ్ఛగా, ఆస్వాదిస్తూ ఆడాలనుకున్నాం. ఫీల్డింగ్ చేస్తున్నప్పుడే పిచ్‌ను క్షుణ్ణంగా గమనించాం. బౌన్స్ కాస్త ఎక్కువగా ఉందని అర్థమైంది. అయితే, మైదానం కొలతలు, బౌలర్ల వేగాన్ని ఉపయోగించుకుని పవర్‌ప్లేలో దూకుడుగా ఆడవచ్చని భావించాం. వైభవ్ తొలి ఓవర్‌లోనే దూకుడుగా ఆడటం జట్టుకు మంచి ఊపునిచ్చింది. అదే జోరును కొనసాగించాలనుకున్నాం" అని వివరించాడు.

స్పోర్ట్స్

ధోని సూపర్ పవర్ అదే.. అతడి నుంచి అది నేర్చుకోవాలి: డుప్లెసిస్



టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని నాయకత్వ పటిమపై దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ ప్రశంసల వర్షం కురిపించాడు. ఆటను సహజసిద్ధంగా అంచనా వేయగలగడం, ఒత్తిడిలోనూ ప్రశాంతంగా ఉండటమే ధోని అసలైన "సూపర్ పవర్" అని అభివర్ణించాడు. తన కెప్టెన్సీలో కూడా ధోని నుంచి ఈ లక్షణాన్ని అలవర్చుకోవాలనుకుంటున్నట్లు డుప్లెసిస్ తెలిపారు.ఇటీవల 'ప్రఖర్ గుప్తా పాడ్‌కాస్ట్'లో మాట్లాడిన డుప్లెసిస్, చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) తరఫున ధోని కెప్టెన్సీలో ఆడిన రోజులను గుర్తుచేసుకున్నాడు. తాను తొమ్మిది సీజన్ల పాటు సీఎస్‌కేలో ఉన్నానని, అందులో మూడుసార్లు ఐపీఎల్ టైటిల్ గెలిచిన జట్టులో సభ్యుడిగా ఉన్నానని చెప్పాడు. "ధోనికి మైదానంలో ఆటపై అద్భుతమైన అవగాహన ఉంది. మ్యాచ్‌కు ముందు ఎక్కువగా ప్రణాళికలు వేసుకోవడానికి ఇష్టపడడు. మ్యాచ్ సమయంలో తన సహజ జ్ఞానంతోనే నిర్ణయాలు తీసుకుంటాడు. అదే అతని సూపర్ పవర్. ఆటను, ఆటగాళ్లను అర్థం చేసుకుంటూనే చాలా ప్రశాంతంగా ఉంటాడు. ఆ ప్రశాంతతను, ఆటను చదివే నైపుణ్యాన్ని అతని నుంచి స్వీకరించి నా కెప్టెన్సీలో అమలు చేయాలనుకుంటున్నాను" అని డుప్లెసిస్ వివరించాడు. చెన్నైతో సుదీర్ఘ అనుబంధం తర్వాత ప్రస్తుతం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ)కు డుప్లెసిస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. ధోని నాయకత్వంలో నేర్చుకున్న పాఠాలు తన కెప్టెన్సీకి ఎంతో ఉపయోగపడుతున్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నాడు.

సందీప్ కిషన్ ‘పవర్ పేట’

‘పడమటి వీధి జానకి’గా రితికా నాయక్- ఓ రేంజిలో గ్లామర్!





యంగ్ హీరో సందీప్ కిషన్ నటిస్తున్న ఆసక్తికర చిత్రం ‘పవర్ పేట’. ఈ సినిమా నుంచి హీరోయిన్ రితికా నాయక్ పుట్టినరోజు (అక్టోబర్ 27) సందర్భంగా ఆమె పాత్రను పరిచయం చేస్తూ చిత్రబృందం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఇందులో ఆమెను ‘పడమటి వీధి జానకి’ అనే విభిన్నమైన పేరుతో పరిచయం చేశారు. విడుదలైన పోస్టర్‌లో రితికా నాయక్ ఎంతో సాంప్రదాయబద్ధంగా, హోమ్లీ లుక్‌లో ఆకట్టుకుంటున్నారు. క్రీమ్ కలర్ హాఫ్ శారీ, పింక్ దుపట్టా, స్లీవ్‌లెస్ బ్లౌజ్‌తో పాటు సాంప్రదాయ ఆభరణాలు ధరించి, పాతకాలం నాటి ఇంట్లో హుందాగా కూర్చుని కనిపించారు. ఈ లుక్ ఆమె పాత్రపై ఆసక్తిని రేకెత్తిస్తోంది. అయితే, పోస్టర్‌లో డీగ్లామర్‌గా కనిపిస్తున్నప్పటికీ, సినిమాలో ఆమె కొన్ని గ్లామరస్ సన్నివేశాల్లో కూడా నటిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా వర్షంలో కొన్ని సీన్లు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. రాజకీయం, ప్రేమ, అధికార పోరాటం వంటి అంశాల నేపథ్యంలో ఈ సినిమాను టాలెంటెడ్ డైరెక్టర్ కృష్ణ చైతన్య తెరకెక్కిస్తున్నారు. సందీప్ కిషన్ ఇందులో ‘సేనాపతి రవి’ అనే పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. మణిశర్మ సంగీతం అందిస్తుండగా, 70ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే సినిమా షూటింగ్ 60 శాతం పూర్తయింది.‘మిరాయ్’, ‘కొరియన్ కనకరాజు’ వంటి విజయాలతో మంచి ఫామ్‌లో ఉన్న రితికా నాయక్ ఈ చిత్రంలో కథానాయికగా ఎంపిక కావడం విశేషం. గతంలో ఈ ప్రాజెక్ట్ పలువురు హీరోల వద్దకు వెళ్లినప్పటికీ, చివరికి సందీప్ కిషన్‌తో ఖరారైంది. తాజాగా విడుదలైన ‘పడమటి వీధి జానకి’ గ్లింప్స్ సినిమాపై అంచనాలను పెంచింది. సందీప్, రితికా మధ్య కెమిస్ట్రీ ఎలా ఉండబోతుందోనని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.

డీఎస్పీ ఇన్బరాజ్‌గా సూర్య... ‘సీన్’ గ్లింప్స్ అదిరింది!



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం ‘సీన్’ నుంచి చిత్ర బృందం అదిరిపోయే అప్‌డేట్‌ను విడుదల చేసింది. జితూ మాధవన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి సూర్య పోషిస్తున్న పాత్రను పరిచయం చేస్తూ “గ్లింప్స్ ఆఫ్ డీఎస్పీ ఇన్బరాజ్” పేరుతో సోమవారం ఒక ప్రత్యేక వీడియోను విడుదల చేశారు. ఈ చిత్రాన్ని నవంబర్ 6న దీపావళి కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ గ్లింప్స్ వీడియోలో డీఎస్పీ ఇన్బరాజ్ పాత్రను చాలా విలక్షణంగా, ఆసక్తికరంగా ఆవిష్కరించారు. క్రైమ్ సీన్‌కు చేరుకున్న ఇన్బరాజ్‌ను ఓ కానిస్టేబుల్ “సార్” అని పిలవాలా లేక “అన్నా” అని పిలవాలా అని అడగడం, అందుకు ఆయన “సార్” అని పిలవమని బదులివ్వడం నవ్వులు పూయిస్తుంది. కరోనా సమయంలో గుంపులుగా ఉన్న జనంపై సరదా వ్యాఖ్యలు చేస్తూ, రీల్స్ కోసం వర్టికల్‌గా వీడియోలు తీయమని సూచించడం ఆయన పాత్రలోని వైవిధ్యాన్ని తెలియజేస్తోంది. ఒకవైపు సిగరెట్ తాగవద్దని సలహా ఇస్తూనే, మరోవైపు తనే సిగరెట్ వెలిగించడం వంటి దృశ్యాలు ఆ పాత్ర స్వభావాన్ని ప్రతిబింబిస్తున్నాయి. మొత్తానికి, రొటీన్ పోలీస్ పాత్రలకు భిన్నంగా సూర్య క్యారెక్టర్ చాలా ‘స్టీట్ స్మార్ట్’గా ఉండబోతోందని ఈ గ్లింప్స్ ద్వారా స్పష్టమవుతోంది. గతంలో ‘సూర్య 47’గా ప్రచారంలో ఉన్న ఈ ప్రాజెక్టుపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో సూర్యకు జోడీగా నజ్రియా నజీమ్ నటిస్తుండగా, నస్లెన్ ‘భావోద్వేగాలు లేని క్రూరమైన ప్రెడేటర్’గా ‘ఈశ్వరన్’ అనే ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నాడు. జాన్ విజయ్, ఆనందరాజ్ తదితరులు ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఝగరం స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సుషిన్ శ్యామ్ సంగీతం అందిస్తున్నాడు.

PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com